అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటి, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, జగ్గంధకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :02 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 04 - సెప్టెంబర్- 2025

మిజోరం గుహలో 700 ఏళ్ల నాటి మానవ అవశేషాలు

మణిపూర్ సరిహద్దులో వెలుగు చూసిన 9 పుర్రెలు, ఎముకలు

మిజోల చరిత్రను మార్చేసే కీలక ఆవిష్కరణగా వెల్లడి

కార్బన్ డేటింగ్‌లో 13వ శతాబ్దం నాటివని నిర్ధారణ

1700లలో మిజోలు వచ్చారన్న పాత వాదనకు సవాల్

అమరావతి : మిజోరాం చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్న ఒక అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. రాష్ట్రంలోని ఓ మారుమూల గుహలో సుమారు 700 ఏళ్ల నాటి మానవ అస్థిపంజరాలను పురావస్తు అధికారులు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ మిజో ప్రజల వలసల చరిత్రపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను సవాలు చేస్తోంది. ఈ అవశేషాలు మిజోరాంలో ఇప్పటివరకు లభించిన అత్యంత పురాతనమైనవని ఇండియన్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ మిగతా..2లో

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 56వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ

పండగ సీజన్ ముందు వినియోగదారులకు 'దీపావళి గిఫ్ట్' ఇచ్చే యోచన

నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల సరళమైన విధానంపై ప్రధానంగా చర్చ

కార్లు, హెూటళ్లు, నిత్యావసరాలు సహా పలు వస్తువుల ధరలు తగ్గే అవకాశం

లగ్జరీ ఈవీలు, బొగ్గు, ఖరీదైన దుస్తులపై పెరగనున్న పన్ను భారం

పొగాకు, లగ్జరీ కార్లపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన

ఢిల్లి : పండగ సీజన్ సమీపిస్తున్న వేళ వినియోగదారులకు, వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈరోజు జరుగుతున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో చెప్పినట్లుగా, ఈసారి 'దీపావళి గిఫ్ట్' రూపంలో పన్నుల తగ్గింపు ఉండవచ్చని మార్కెట్ వర్గాల్లో బలమైన అంచనాలు నెలకొన్నాయి.

కూటమి ప్రభుత్వం రాకతో
చేనేతకు మహర్దశ..

- రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు.
- అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఈ నేపథ్యంలో.. మరో కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు..
మంత్రి నారా లోకేశ్

- అమరజీవి త్యాగం.. అజరామరం
- దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు
- ఆయన ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్స్ స్టేట్స్
- అమరావతిలో ఆయన స్మృతివనం ఏర్పాటు
- రోశయ్య రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుంది..
- శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్?
- రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త

అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిది అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్?మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదు, దక్షిణాదిలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు. మిగతా..2లో

లిక్కర్ కేసులో సిట్ సోదాలు
బయటపడుతున్న ఆసక్తికర విషయాలు

- మద్యం కేసులో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లో సిట్ బృందాల సోదాలు
- వరుస తనిఖీల్లో బయటపడుతున్న డొల్ల కంపెనీల వివరాలు

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీల వివరాలకు పొంతన లేదు. రికార్డుల్లో కంపెనీ పేరు ఒకటి ఉండగా, భౌతికంగా మరో కార్యాలయం ఉంది. లిక్కర్ స్కాంలో నిందితుల లింకులు, చైన్ బహిర్గతమై బండారం బట్టబయలు అవుతోంది. లిక్కర్ స్కాంలో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్?లలో మిగతా..2లో

కవితకు కేఏ పాల్ ఆఫర్

- బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన కవిత
- ప్రజాశాంతి పార్టీలోకి రావాలని కేఏ పాల్ ఆఫర్
- బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో అని వ్యాఖ్య

నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి
సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను సత్కరించిన అమిత్ షా



ఢిల్లి :నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు నిలుపుకోవడమో లేదా భద్రతా బలగాలు చేతిలో హతమవ్వటమో తేల్చుకోవాలన్నారు. వారికి ఈ రెండే దారులు ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను కేంద్ర హెూంమంత్రి అమిత్? షా దిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేసారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని

ఉగ్రవాదంపై
భారత్ పోరుకు జర్మనీ మద్దతు

- ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం
- మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ సహకారం
- 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన జైశంకర్
- భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందంపై చర్చలు

ఢిల్లి :ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. మిగతా..2లో

నన్ను బయటకు పంపారు మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా

- తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియా సమావేశం - హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు
- హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? అని ప్రశ్నించిన కవిత

పాపం ఊరికే పోదు..
రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా

- పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.
- ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు.
- ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతాది 2లో

మహబూబ్ నగర్: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో
తెలంగాణ మంత్రి భేటీ

- పామాయిల్ గెలలకు టన్నుకు రూ.25 వేల మద్దతు ధర డిమాండ్
- ఇందుకోసం పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని సూచన
- వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలని విజ్ఞప్తి
- పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని 5 జిల్లాలను చేర్చాలని కోరిక

మొదటి పేజి తరువాయి

మిజోరం గుహలో 700 ఏళ్ల నాటి మానవ అవశేషాలు

హెరిటేజ్ మిజోరాం విభాగం ప్రకటించింది.వివరాల్లోకి వెళితే, మణిపూర్ సరిహద్దుకు సమీపంలోని సైచువల్ జిల్లాలోని నార్త్ ఖాన్లెక్ గ్రామం దగ్గర ఉన్న థింగ్ఖువాంగ్ అడవిలో ఈ గుహ ఉంది. ఈ ఏడాది జనవరి 11న ఒక స్థానిక వేటగాడు ఈ అవశేషాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించాడు. మే నెలలో రాష్ట్ర కళా, సాంస్కృతిక శాఖకు చెందిన పురావస్తు నిపుణుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. సముద్ర మట్టానికి సుమారు 1,228 మీటర్ల ఎత్తులో, చేరుకోవడానికి అత్యంత కష్టంగా ఉన్న ఈ గుహలో 9 మానవ పుర్రెలు, తొడ ఎముకలతో పాటు 'దావో' అనే పురాతన ఆయుధాలు, కత్తులు, పగిలిన కుండ పెంకులు లభ్యమయ్యాయి. ఈ అవశేషాల నమూనాలను అమెరికాలోని ప్రయోగశాలకు కార్బన్-14 పరీక్షల కోసం పంపగా, వాటి నివేదిక అందింది. ఈ నివేదిక ప్రకారం, ఈ అస్థిపంజరాలు క్రీ.శ. 1260 నుంచి 1320 మధ్య కాలానికి చెందినవని పురావస్తు శాస్త్రవేత్త వాన్లాల్ఖామా సింగ్సన్ ధ్రువీకరించారు. ఇప్పటివరకు ఉన్న ఆధారాల ప్రకారం, మిజో ప్రజలు 1,700వ సంవత్సరం ప్రాంతంలో మిజోరంకు వలస వచ్చారని భావిస్తున్నారు. అయితే, తాజా ఆవిష్కరణ ఈ నమ్మకాన్ని ప్రశ్నిస్తోందని, వారి చరిత్ర ఇంకా పురాతనమైనదని సూచిస్తోందని ఇంక్టాక్ కన్వీనర్ రిన్ సంగ తెలిపారు. 1,485వ సంవత్సరానికి చెందినవిగా భావిస్తున్న వాంగ్చియా ప్రదేశంలోని అవశేషాల కన్నా ఇవి మరో 200 ఏళ్లు పాతవని ఆయన వివరించారు. ఈ అవశేషాలు ఏ జాతికి లేదా వంశానికి చెందినవో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల సహాయంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనుంది. ఈ ఫలితాలు మిజోల చరిత్రపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

కవితకు కేఏ పాల్ ఆఫర్

బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవితకు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆఫర్ ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలోకి కవితను ఆహ్వానించారు. కవితను పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. "కేసీఆర్ కూతురు కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. బీసీల కోసం పోరాడుతానని కవిత చెబుతోంది. కవిత... నిజంగా నీవు బీసీల కోసం పోరాడాలంటే... ఇప్పుడు బీసీల కోసం ఉన్న ఏకైక పార్టీ ప్రజాశాంతి పార్టీ. ప్రజాశాంతి పార్టీతో చేయి కలుపు, నువ్వు బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో. బీజేపీ బ్రాహ్మణుల పార్టీ. కాంగ్రెస్ రెడ్ల పార్టీ. దొరసానివైన నిన్ను ప్రజలు నమ్మాలంటే... గద్దరన్న చేరిన పార్టీ ప్రజాశాంతి పార్టీలో చేరు. ప్రజాశాంతి పార్టీలోకి రా. జూబ్లీహిల్స్ లో పోరాడుదాం... రుజువు చేసుకుందాం... అందరి మనసులు గెలుచుకుందాం" అంటూ కవితను కేఏ పాల్ ఆహ్వానించారు.

ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు. జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ

హైదరాబాద్: తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి

అమిత్ షా కొనియాడారు. వేడి, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచేయకుండా కర్రెగుట్టలో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయిని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణాలను అడ్డుకొని మావోయిస్టులు గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించారని అమిత్ షా మండిపడ్డారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా 6.5 కోట్ల మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు.

21 ఎన్?కౌంటర్లు

నక్సల్స్ ఏరివేత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనాయకులు సహా అనేక మంది హతమయ్యారు. భద్రతా దళాలు మొత్తం 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆర్పీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, నారాయణపుర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోగా వారికి ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. దంతేవాడలో 15 మంది, కాంకేర్‌లో 13, నారాయణపూర్‌లో ఎనిమిది మంది, సుక్మా ఎస్?పీ ఎదుట ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం వల్ల నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు అధికారులు తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు మరణించారని, 803 మంది అరెస్టు కాగా 431 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

ప్రస్తుతం ఉన్న 5, 12, 18, 28 శాతం అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు శ్లాబులతో కూడిన సరళమైన విధానాన్ని తీసుకురావడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. వస్తువులు, సేవలను 'మెరిట్', 'స్టాండర్డ్' అనే రెండు కేటగిరీలుగా విభజించి, తదనుగుణంగా కొత్త పన్ను రేట్లను నిర్ణయించే అవకాశం ఉంది. ఈ మార్పుల వల్ల సామాన్యులు వాడే పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

ఏవి చౌక కానున్నాయి?

తాజా ప్రతిపాదనల ప్రకారం, 1200సీసీ లోపు చిన్న కార్లు, 350సీసీ లోపు మోటార్‌సైకిళ్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించవచ్చు. సబ్బులు, షాంపూలు, నూనెలు వంటి నిత్యావసరాలు 18 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి మారవచ్చు. పన్నీర్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, హోటల్ గదులు, సినిమా టికెట్లపై కూడా పన్ను భారం తగ్గనుంది. క్యాన్సర్ మందులపై జీఎస్టీని పూర్తిగా మినహాయించే అవకాశం ఉంది.

ఏవి ప్రియం కానున్నాయి?

అయితే, కొన్ని వస్తువులు, సేవల ధరలు పెరిగే సూచనలు కూడా ఉన్నాయి. రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షల మధ్య ధర ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. రూ. 2,500 కంటే ఎక్కువ విలువైన దుస్తులు కూడా ప్రియం కానున్నాయి. మరోవైపు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలా, లగ్జరీ ఆటోమొబైల్స్ వంటి వాటిపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.ఈ మార్పుల వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 50,000 కోట్ల ఆదాయం తగ్గినా, దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రావచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బీఆర్ఎస్? ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆమె రాజీనామా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె, భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. "పదవులు పోతే, సస్పెండ్ చేస్తే పోయే బంధం కాదు మాది. వ్యక్తిగత లబ్ధిపొందాలనే ఆలోచనతో పార్టీలో కొందరు ఉన్నారు. మేము ముగ్గురం కలిసి ఉండకూడదు, మా కుటుంబం బాగుండవద్దని కోరుకుంటున్నారు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. ఇందులో భాగంగానే నన్ను పార్టీలో నుంచి బయటకు పంపారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడతానని నన్ను బయటకు పంపారు. భవిష్యత్తులో ఇదే ప్రమాదం కేటీఆర్‌కు కూడా పొంచి ఉంది. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపారు. అని కవిత పేర్కొన్నారు.

నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా : కవిత

హరీశ్?రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? : ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్?రావు, మాజీ ఎంపీ సంతోశ్??ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్?ఎస్? పార్టీలో ఉన్న కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం

చేశారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. కేసీఆర్? స్ఫూర్తిగానే సామాజిక తెలంగాణ గురించి మాట్లాడానని తెలిపారు. సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నానని ప్రచారం చేశారన్నారు. హరీశ్?రావు, సంతోశ్?లు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్? పార్టీకి వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీఆర్?ఎస్? పార్టీకి సామాజిక తెలంగాణ అవసరం లేదా? బంగారు తెలంగాణ కావాలని నినాదం ఇచ్చింది కేసీఆర్? కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్?రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు. "నేను రామన్న (కేటీఆర్)ను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా? నాకైతే అనుమానమే." - కవిత అవి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయి : నవంబరు 23 నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానని కవిత తెలిపారు. బీఆర్?ఎస్? జెండా కప్పుకుని ప్రజా సమస్యలపై మాట్లాడానని అన్నారు. తాను చేసిన పనులన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అనేది తనకు తెలియదని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయనేది పార్టీ పెద్దలు ఆలోచించుకోవాలన్నారు. నాపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోంది : తనపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోందని, తన పార్టీ ఆఫీసులో చెప్పానని కవిత గుర్తు చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? తనకు ఫోన్? చేయరా అని ప్రశ్నించారు. పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? ఒక్కమాట మాట్లాడారా అని అడిగారు. తాను మాట్లాడితేనే స్పందన రాకపోతే మహిళా కార్యకర్తలకు ఎలా స్పందన వస్తుందని నిలదీశారు. హరీశ్?రావు, సీఎం ఒకే విమానంలో వెళ్లినప్పుడు ఈ కుట్రలు జరిగాయా? : రేవంత్?రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ప్రయాణించినప్పుడు కుట్రలు మొదలయ్యాయని కవిత ఆరోపించారు. తమ కుటుంబాన్ని విడగొట్టాలనే కుట్రలు మొదలయ్యాయని, సీఎం రేవంత్? రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ఇద్దరూ కలిసి ప్రయాణించారా? లేదా? జవాబు ఇవ్వాలన్నారు. రేవంత్?రెడ్డిపై పోరాడుతున్నందున తమ కుటుంబంపై కుట్రలు జరుగుతాయని అన్నారు. తనపై కుట్రలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయో హరీశ్?రావు, రేవంత్?రెడ్డి చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.

దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు.. మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఆ ఆయన ఆమరణ నిరాహార దీక్ష వలన దేశ రాజకీయాల్లోనే పెను మా ర్పులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు తెలుగుజాతి కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. గాంధీ ఫాదర్ ఆఫ్ నేషన్ అయితే.. పొట్టి శ్రీరాములు ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్స్ స్టేట్స్ అని పిలుస్తారని తెలిపారు. కొన్ని దీపాలు వెలుతురిని ఇస్తాయి.. మరికొన్ని దీపాలు దారిని చూపిస్తాయని లోకేష్ అన్నారు. ప్రాణత్యాగం చేసి కోట్లాది మందికి దారి చూపించిన దీపం పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 58 రోజులపాటు ఆయన చేసిన దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతి రాజధానులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దళితులను గుడిలోకి ప్రవేశించాలని పొట్టి శ్రీరాములు పోరాడారని గుర్తు చేశారు.

ఎయిర్ ఇండియా విమానంలో తనిఖీలు పొట్టి శ్రీరాములు వంటి వ్యక్తి పదిమంది ఉంటే భారతదేశానికి స్వాతంత్రం ఒక్క ఏడాదిలో వస్తుందని ఆనాడు గాంధీ చెప్పారని అన్నారు. ఆయన జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని పేర్కొన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన పోరాడే అని తెలిపారు. పొట్టి శ్రీరాములు నుంచి పట్టుదలను నేర్చుకోవాలన్నారు. ఏదైనా సాధించాలని పట్టుదలతో తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక వస్తుందని అన్నారు. ఎన్ని దశాబ్దాలు అయినా ఆయనను ఈరోజు గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన చేసిన త్యాగమే అని అని తెలిపారు. మాజీ సీఎం దివంగత రోశయ్యను కూడా లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఆయన గవర్నర్ అయిన తర్వాత ఏడాదికి ఒకసారి అయినా మాట్లాడే వాడిని గుర్తు చేశారు. మీరు రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుందని ఆయనతో తాను చెప్పానని అన్నారు. మిమ్మల్ని చూసి పెరిగినవాడిని.. మీరు ఎలా అసెంబ్లీలో పోరాడారో చూశానన్నారు. రాజశేఖర్‌రెడ్డికి.. చంద్రబాబు నాయుడుకి మధ్య యుద్ధం జరుగుతుంటే.. ఒక్క మాటతో దానిని చల్లబరిచే వారిని ఆయన గుర్తు చేశారు. ఇలా రాష్ట్రం కోసం పనిచేసిన వారందరినీ మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పొట్టి

శ్రీరాములు స్మృతివనం కట్టడమే కాదు.. ఒక రీసెర్చ్ చైర్మన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు చరిత్రపై పరిశోధన జరగాలని లోకేశ్? ఆకాంక్షించారు.

పాపం ఊరికే పోదు.. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

నేను బాధ్యత తీసుకుంటా...

అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.

భూమికి బదులు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. లో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి..

ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటి ముద్ద పాలమూరుకు పెడతా..

కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కొగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కివెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ..

ప్రభుత్వం ఇచ్చిన హామీ.. మేరకు త్వరలో.. చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు రానున్నాయని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆమె ఇవాళ మీడియాతో మాట్లాడారు..రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించిందని పేర్కొన్నారు. ఈ మేరకు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించిందని స్పష్టం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని వివరించారు. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. రోజు రోజుకూ చేనేత వస్త్రాల వినియోగం పెరుగుతుందని అన్నారు. నేతన్నలకు 365 రోజుల ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి సవిత ధీమా

సంపాదకీయం

బీఆర్ఎస్ భవితవ్యం ఏమిటి

భారతదేశంలో ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తు ఉన్నదా? తెలంగాణలో ఒకప్పుడు ఉజ్వలమైన పాత్రను పోషించిన భారత రాష్ట్ర సమితి దుస్థితి చూస్తుంటే ఈ అనుమానం రాకమానదు. బీఆర్ఎస్ ఎదుర్కొంటున్న పరిస్థితి అన్ని ప్రాంతీయ పార్టీలకూ వస్తుందని చెప్పలేము కాని బీఆర్ఎస్ దుస్థితి నుంచి మాత్రం ప్రాంతీయ పార్టీలు, వాటి నేతలు ఎలా వ్యవహరించకూడదో తెలుసుకునే అవకాశం ఉన్నది, తెలుసుకోవాలి కూడా. గత లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి కేవలం 240 సీట్లు మాత్రమే లభించాయి. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. ఇండియా కూటమిలో కాంగ్రెస్ సంఖ్యాబలం కంటే రెట్టింపుకు పైగా సంఖ్యాబలం ప్రాంతీయ పార్టీలదే. అంత మాత్రాన ప్రాంతీయ పార్టీల పరిస్థితి మెరుగ్గా ఉన్నదని చెప్పడానికి వీల్లేదు. ఇందుకు 2024 జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలే తార్కాణం. కాని బీజేపీకి మద్దతునిచ్చిన ప్రాంతీయ పార్టీల్లో ఒక్క తెలుగుదేశం, జేడీ(యు) ప్రధాన పార్టీలు కాగా మిగతావన్నీ చిన్నా చితక పార్టీలు. ఎన్డీఏలో ఉన్నామని చెప్పుకుంటున్న దాదాపు 20 పార్టీలకు ఒక్క సీటూ లేదు. ఇండియా కూటమిలో కూడా సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, తృణమూల్ మాత్రమే ప్రధాన పార్టీలు. దాదాపు 30కి పైగా పార్టీలు రెండు కూటముల్లోనూ అయిదు స్థానాలలోపే సాధించగా, వాటిలో మెజారిటీ పార్టీలకు కేవలం ఒక్కొక్క సీటే లభించింది. బీజేడీ, బీఆర్ఎస్, అన్నాడీఎంకే వంటి ప్రధాన పార్టీలు అదృశ్యం కాగా, శివసేన, లోక్ జనశక్తి, ఎన్‌సీపీ, జేఎంఎం వంటి పార్టీలు నిలదొక్కుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. నిజానికి భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీల్లో కెల్లా జూనియర్ పార్టీ. డీఎంకే 1949లోనూ, ఆ పార్టీ నుంచి చీలిన అన్నాడీఎంకే 1972లోనూ జన్మించాయి. శివసేన 1966 నుంచీ ఉనికిలో ఉన్నది. జార?ండ్ ముక్తి మోర్చా 1972లో ఆవిర్భవించింది. తెలుగుదేశం 1982లో ఏర్పడితే, సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సీపీ 1990వ దశకంలో జన్మించాయి. ఈ పార్టీలన్నీ ఇవాళ్టికీ అస్తిత్వంలో ఉండగా అవి ఏర్పడిన ఎంతో కాలానికి జన్మించిన బీఆర్ఎస్ మాత్రం ఎందుకు అంతర్గత సంక్షోభంలో చిక్కుకున్నది? ఈ విషయమై ఆ పార్టీ ఆత్మపరీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. చాలా ప్రాంతీయ పార్టీలకు ఒక సిద్ధాంతం, చరిత్ర, లక్ష్యాలు ఉన్నాయి. అవి రాజ్యాంగంలో పీఠిక లాంటివి. ఇటీవల మరణించిన జేఎంఎం అధినేత శిబూసోరెన్ కేవలం రాజకీయ నాయకుడు కాడు. భూస్వాములు, వడ్డీ వ్యాపారులు ఉపాధ్యాయుడైన తన తండ్రిని 1957లో హత్య చేస్తే వారికి వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడుతూ ఎదిగిన ప్రజా నాయకుడు. ఆదివాసీలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం, వారిని కట్టుబానిసత్వం నుంచి విముక్తి చేయడం కోసం పోరాడినవాడు. డీఎంకేకు 1916 నుంచే ద్రవిడ ఉద్యమం నిర్వహించిన చరిత్ర ఉన్నది. పెరియార్, అన్నాదురైలు నిర్మించిన వారసత్వం ఉన్నది. ఇవాళ స్టాలిన్ ఆ వారసత్వాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సోషలిస్టు నాయకుడు రామ్‌మనోహర్ లోహియా సామాజిక న్యాయం కోసం ప్రారంభించిన పోరాట క్రమంలో సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ ఉద్భవించాయి. ములాయం తర్వాత అఖిలేశ్, లాలూ తర్వాత తేజస్వి తమ తండ్రుల దారిలో రాష్ట్రాల్లో బీజేపీని ఢీకొంటున్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా 85 ఏళ్ల వయస్సులో శరద్ పవార్ మరాఠా ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పోరాడుతున్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి కూడా బెంగాలీల ఆత్మగౌరవానికి తానే ప్రతీకగా భావిస్తూ బీజేపీని శాయశక్తులా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. తెలుగు వారి ఆత్మగౌరవం, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పడిన తెలుగుదేశం ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, రాష్ట్ర విభజన జరిగినా అస్త సన్యాసం చేయకుండా నిలదొక్కుకుని ఇవాళ కేంద్రంలో ఎన్డీఏ సర్కార్‌కు కీలక మద్దతునిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. చంద్రబాబు లాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతోనూ కాంగ్రెస్‌తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టినవారు కాదు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించేవారు కారు. మరి కేసీఆర్‌కు ఏమైంది? ఆయన పార్టీ ఎందుకు లుకలుకలకు గురవుతోంది? కారణం ఏమంటే తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ కేసీఆర్ దూరం కావడమే. నేల విడిచి సాము చేయడమే. చాలా మంది ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్‌కు లేవు. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేందుకు తోడ్పడింది. కేసీఆర్ పార్టీ ప్రారంభించిన ఏడేళ్ల వరకూ కేటీఆర్, కవిత దరిదాపుల్లో ఉండేవారు కాదు. 'మా రాము అమెరికాలో ఉంటాడు. నెలకు 300 డాలర్లు పంపుతాడు. తెలంగాణ ఏర్పడకపోయినా నా మనుగడకేమీ ఢోకా లేదు' అని ఆయన తుగ్లక్ రోడ్‌లో కేటీఆర్‌ను పరిచయం చేసిన రోజులున్నాయి. చాలా పార్టీల్లో ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం సహజం. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూ, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. అన్నీ సజావుగా జరిగాయి. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక

అఫ్గాన్‌కు ఆపత్సమయం

అంతరిక్షాన్ని దాటి గ్రహాలను పలకరించి, సూర్యుడిపై సైతం నిశితంగా చూపు సారించేందుకు తహతహలాడుతున్న మనిషి తన కాళ్లకిందనున్న నేలలో జరిగే కల్లోలం ఏమిటో, అది ఎప్పుడు ఎందుకు కంపించి పెను విపత్తుల్ని తెచ్చిపెడుతున్నదో తెలియని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. అంతా అయినాక భూకంప కేంద్రం ఎక్కడో, దాని తీవ్రత ఏపాటో చెప్పగలుగుతున్నా ముందుగా పసిగట్టడం అసాధ్యంగానే ఉంది. సోమవారం అఫ్గానిస్తాన్‌లో సంభవించిన భూకంపంలో ఇంతవరకూ 1,400 మందికి పైగా మరణించగా వేలాది మంది గాయపడ్డారు. ఆకలి, అనారోగ్యం, పేదరికం వంటి అనేకానేక క్లేశాలతో కొట్టుమిట్టాడుతున్న అఫ్గాన్ ప్రజలకు అక్కడి తాలిబన్ పాలకులు అదనపు సమస్య. వారి విధానాలను సాకుగా చూపి పలు దేశాలు ఇప్పటికీ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. భారత్ గుర్తించకపోయినా వివిధ రూపాల్లో దౌత్యం నెరపుతున్నది. ఇప్పుడు తక్షణ సాయం అందించింది. 2021 ఆగస్టులో తాలిబన్‌లు కూలదోసిన అష్రాఫ్ ఘనీ సర్కారే చాలా దేశాల దృష్టిలో 'నిజమైన' ప్రభుత్వం. చాలా దేశాల్లో ఘనీ ప్రభుత్వ రాయబార కార్యాలయాలే ఉన్నాయి. అఫ్గాన్‌కు ఆ దేశాలు అందించాల్సిన సాయమంతా ఐక్యరాజ్యసమితి సంస్థలకే వెళ్తుంది. వాటిని స్వచ్ఛంద సంస్థలు స్వీకరిస్తాయి. అఫ్గాన్‌ను 2001%-%21 మధ్య తన ఉక్కు పిడికిట్లో బంధించి, ఆ దేశాన్ని అనేక విధాల ధ్వంసం చేసి నిష్క్రమించిన అమెరికా... యూఎస్ఎయిడ్ కింద ఏటా అఫ్గాన్‌కిచ్చే 380 కోట్ల డాలర్ల మానవీయ సాయానికి ఈ ఏడాది జనవరి నుంచి కోత విధించింది. పర్యవసానంగా ఆ సాయం 76 కోట్ల డాలర్లకు పడిపోయింది. అందుకే ఇప్పుడు తక్షణమే అందాల్సిన వైద్యసాయం మొదలుకొని పునరావాసం వరకూ అన్నిటికన్నీ పడకేశాయి. పపంచంలో అత్యంత ప్రమాదకర రీతిలో క్రియాశీలంగా ఉన్న భూకంప ప్రాంతాల్లో అఫ్గాన్ ఉన్న హిందూకుష్ పర్వత శ్రేణి ప్రాంతం ఒకటి. ఇక్కడ భారత పలక, యూరేసియా పలకలు పరస్పరం ఢీకొంటున్నాయి. పర్యవసానంగా ఏర్పడే రాపిడి వల్ల శక్తి విడుదలై అది తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరటంతో ప్రకంపనలు జనం అనుభవంలోకొస్తాయి. భూకంప కేంద్రం భూ ఉపరితలానికి దగ్గర లో ఉంటే ఆ ప్రకంపనల తీవ్రత అధికంగా ఉండి పెను ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. తాజాగా సంభవించిన భూకంప కేంద్రం ఉపరితలానికి కేవలం 8 కిలోమీటర్ల లోతులో ఉందంటున్నారు. అందువల్లే తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6గా నమోదైనా, ప్రాణనష్టం, ఆస్తినష్టం ఎక్కువున్నాయి. లోలోతు పొరల్లో సంభవించే భూకంపాల వల్ల విడుదలయ్యే తరంగాలు ఉపరితలానికి చేరేలోపే తమ శక్తిని చాలాభాగం కోల్పోతాయి. కనుకనే నష్టం తక్కువుంటుంది. ఉత్తర అఫ్గాన్‌లోని పామీర్%-%హిందుకుష్ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఎక్కువ. కానీ అవి దాదాపు 200 కిలోమీటర్ల లోతులో సంభవిస్తుంటాయి. ఇందుకు భిన్నంగా పశ్చిమ పాకిస్తాన్, ఆగ్నేయ అఫ్గాన్ ప్రాంతంలోని సులేమాన్ పర్వత శ్రేణి వద్ద భూ ఉపరితలానికి సమీపంగా భూకంప కేంద్రాలుంటాయి. భూకంపాలు వాటంతటవే ప్రమాదకరమైనవి కాదు. అవి సంభవించినప్పుడు ఆ ప్రాంతంలో ఉండే కట్టడాలు, ఆ విపత్తు విషయంలో అక్కడి పౌరుల్లో ఉండే అవగాహన నష్టం తీవ్రతను తగ్గిస్తాయి. భూకంపాల విషయంలో ఎంతో అనుభవాన్ని గడించి, ప్రాథమిక విద్యాస్థాయి నుంచీ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న జపాన్ ఇందుకు ఉదాహరణ. అక్కడ భూకంపాన్ని తట్టుకునే విధంగా భవంతులు నిర్మించటం తప్పని సరి. అందువల్లే భూకంప తీవ్రత ఎక్కువున్న సందర్భాల్లో సైతం జపాన్‌లో ప్రాణనష్టం కనిష్ఠంగా ఉంటున్నది. మెరుగైన, శాస్త్రీయమైన ఆవాసాల నిర్మాణానికయ్యే అధిక వ్యయాన్ని భరించే స్తోమత దారిద్ర్యంలో కొట్టుమిట్టాడే అఫ్గాన్ ప్రజలకు లేదు. అందుకే స్థానికంగా లభించే మట్టి, రాళ్లు, ఇటుకలతో ఇళ్లు నిర్మించుకుంటారు. పైగా అవి పర్వత సానువుల్లో ఉంటాయి. విపత్తుల సమయాల్లో ఒక్కసారిగా కుప్పకూలి పౌరులకు బయట పడే వ్యవధినీయవు. ఈ ఆపత్సమయంలో అఫ్గాన్‌ను ఆదుకోవటం ప్రపంచ దేశాల బాధ్యత. సాధారణ సమయాల్లో ఏం చేసినా చెల్లుతుందిగానీ, విపత్తులు విరుచుకు పడినప్పుడు అందరూ ఏకం కావాలి. మానవీయతను చాటుకోవాలి.

స్కూళ్లలో 'షుగర్ బోర్డులు' పెడితే చాలదు!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ 2025 ఆగస్ట్ 21 నాడు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల అన్నింటిలో 'షుగర్ బోర్డులు' పెట్టాలని ఒక ఆదేశాన్ని జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ బోర్డు మే 14న విడుదల చేసిన సర్క్యులర్ అమలులో భాగంగానే తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ బోర్డులు పెట్టేందుకు పూనుకుంటున్నారు. అయితే పిల్లలలో ఊబకాయానికి, మధుమేహానికి దారి తీస్తాయన్న హెచ్చరికలతో స్కూళ్లలో ' షుగర్ బోర్డులు' పెట్టడంతో సరిపోతుందా? అన్నది ప్రశ్న!

- హెూం వర్క్‌కు ఏఐ ఉపయోగించడం మంచిదేనా?

మన పిల్లలను శారీరక, మానసిక సమర్థులుగా రూపొందించే చర్యలన్నింటినీ చేపట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. అందుకే కేంద్ర ప్రభుత్వం పంచదార అధిక మోతాదులో ఉన్న జంక్ ఫుడ్స్ తినడం వల్ల ఈ తరం పిల్లల్లో ఊబకాయం, మధుమేహం ఆందోళనకర స్థాయిలో పెరిగిన రీత్యా, పంచదార అధిక సేవనం వల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించి, సీబీఎస్ఈ ఆ మేరకు హెచ్చరికలు జారీ చేయడాన్ని స్వాగతించదగినదే. రోజు వారీగా పిల్లలు తీసుకుంటున్న కేలరీలలో పంచదార నుండి వచ్చే కేలరీలు 5 శాతానికి మించకూడదన్నది వైద్య వర్గాల సూచన కాగా మన పిల్లలు తీసుకుంటున్న ఆహారంలోని కేలరీలలో 13 నుంచి 15 శాతం ఉన్నట్లు గుర్తించారు.

లైంగిక సమ్మతిపై.. మార్పు రావాలి!

జంక్ ఫుడ్స్‌పై నిషేధం!

నిజానికి ఈ అధిక పంచదార వినియోగం బాల్యంలోనే మన భావి భారత పౌరులను రోగ గ్రస్తులుగా చేసే దుస్థితి రావడం విచారకరం. 2010లోనే ఢిల్లీ హైకోర్టులో ఉదయ్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేసి జంక్ ఫుడ్స్‌ను నిషేధించమని కోరడంతో ఈ చర్చ మొదలైంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ భారతీయ ఆహార సంరక్షణ ప్రమాణాల ప్రాధికార సంస్థ జాతీయ పోషకాహార సంస్థ వంటివి కోర్టు ముందుకు వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 2015లో కోర్టు ఇచ్చిన తీర్పులో ఇందుకు సంబంధించిన నిర్దిష్ట నిబంధనలను రూపొందించమని పై సంస్థలను ఆదేశించింది. 2013లోనే ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని జంక్ ఫుడ్స్ అమ్మకాలను స్కూళ్లలో నిషేధించమని అదే కోర్టు కోరింది. 2019లో తమిళనాడు ప్రభుత్వం చిప్స్, పిజ్జాలు, బర్గర్లు, ఫ్రెంచి ఫ్రైస్, ఫ్రైడ్ చిప్స్, సమోసా, చోలా భటూర, గులాబ్ జాం, మిఠాయిలు, నూడిల్స్, కూల్ డ్రింక్స్ (కోకాకోలా, పెప్సీ, వగైరాలు)ను స్కూళ్లలో నిషేధించింది. స్కూల్ అసెంబ్లీలలో పిల్లల చేత జంక్ ఫుడ్స్ జోలికి పోకుండా ఉంటామని ప్రతిజ్ఞలు చేయించింది.

హద్దులెరిగిన స్నేహం

అన్ని స్కూళ్లూ ఆటల్ని వదిలేశాయి..

నిజానికి పంచదార దట్టించిన ఆహారాలు పిల్లల్లో ఊబకాయం, మధుమేహాలనే గాక దంత క్షీణత, గుండె జబ్బులు, బి.పి., మతి మరుపు, మెదడు పనితనం దెబ్బతినడం, మానసిక కుంగుబాటు (డిప్రెషన్) వంటి అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నట్లు అనేక పరిశోధనల్లో నిర్ధారణ అయింది. అనారోగ్య సమస్యలతో పిల్లలు క్లాస్ రూముల్లో అభ్యసనంపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. మరోవైపు మన స్కూళ్లన్నీ ఇంజనీర్లు, డాక్టర్లుగా తయారు చేసేలా ర్యాంకులు సాధించాలనే హడావిడి పెట్టి ఆటలనీ, వ్యాయామాలనీ వదిలి వేశాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ పిల్లల శారీరక సామర్థ్యాలను పెంచాలన్న స్పృహను కోల్పోయాయి.

సాగు ఎంత పెరిగినా.. రైతు జీవితం బాగుపడదా?

షుగర్ బోర్డులపై ప్రధాని పిలుపు..

2025 మే 25న మన ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్య క్రమంలో షుగర్ బోర్డుల విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించి 'ఫిట్ ఇండియా' (పటుత్వం/దేహదారుఢ్యం గల పౌరులతో కూడిన భారత్)ను నిర్మించాలని పిలుపు ఇచ్చారు. 'మద్యపానం ఆరోగ్యానికి హానికరం', 'పొగతాగడం ప్రమాదం' లాంటి హెచ్చరికలు చేస్తూనే సినిమాల్లో, టీవీలలో వాటిని మరింత ఎక్కువగా చూపుతున్నారు. 'షుగర్ బోర్డులు' కూడా ఇలాంటి మొక్కుబడి కార్యక్రమం కాకూడదు. పిల్లల ఎదుగుదలలో ఎంతో ప్రభావం చూపే వీటిని స్కూల్ ఆవరణలోనూ, 50 మీటర్ల దూరం వరకు వీటి అమ్మకం నిషేధిస్తేనే సరిపోదు. ప్రమాదకరమైన ఈ ఆహారాల తయారీనే కట్టడి చేయాలి/నిషేధించాలి. పోషకాహార అంశాల్ని స్కూల్ సిలబస్‌లో భాగం చేయాలి. ఆహారం వండే/తయారు చేసే వర్కు షాపులు కనీసం వారానికొకటి పిల్లలచే చేయించాలి. తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు పోషకాహార పరిజ్ఞానం తప్పనిసరిగా అందించాలి.

బయోక్లాక్‌కి విరుద్ధంగా ఈట్ స్ట్రీట్‌లు..

సాధారణంగా మన శరీరాలకు బయో క్లాక్ ఉంటుంది. ఇది హార్మోన్లు విడుదలయ్యే క్రమానికి అనుగుణంగా ఆహార వేళలు, నిద్ర వేళలు ఉండాల్సిన అవసరాన్ని చెప్పడమే గాదు, అమలు పరచాలి. అర్ధరాత్రి వరకు 'ఈట్ స్ట్రీట్'లకు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి. అక్కడ అమ్ముతున్న వాటిలో అత్యధికం అనారోగ్యకరమైనవే. అలాగే స్కూల్‌లో ఆటాడుకునే స్థలం తప్పని సరిగా ఉండాలన్న నియమాన్ని అమలు పరచాలి. ఆటలకు, వ్యాయామానికి తగిన సమయం స్కూల్ టైమ్ టేబుల్‌లో కేటాయించాలి. వ్యాయామ విద్య చదువులో అంతర్భాగం కావాలి. దేహ దారుఢ్యంతో, మనో వికాసం ముడిపడి ఉందన్న అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజారోగ్య రంగంలో పని చేస్తున్న వైద్యులుగా, పిల్లల సమగ్ర అభివృద్ధి పట్ల శ్రద్ధ ఉన్న వారిగా మేం ఈ విజ్ఞాపన చేస్తున్నాం. పై చర్యల అమలు కోసం పూనుకోవాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు-ఆరోగ్యకర పిల్లలతో కూడిన దేశ నిర్మాణం కోరేవారంతా మాతో గొంతు కలపాలని కోరుతున్నాం.

రాళ్లెత్తిన కూలీపై సీబీఐ విచారణా?

'తెలంగాణ కోటి ఎకరాల మాగాణం' కావాలని తపించిన అపర భగీరథుడిపై సీబీఐ దర్యాప్తు జరుపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం చూస్తుంటే 'తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ కష్టానికి ఇదా ప్రతిఫలం' అన్న నిర్వేదం ప్రజల్లో కనిపిస్తున్నది. ఏ ఉద్యమ స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణను సాధించారో, అదే ఉత్సాహంతో ప్రజల ఆశలను నెరవేర్చడానికి ఆయన కష్టించి పనిచేయడం ఇప్పుడు నేరమైపోయింది. గోదావరి-కృష్ణా నదులను కలపడానికి ఆయన చేసిన కృషి నేటి పాలకులకు తప్పులా కనిపిస్తున్నది. ప్రాజెక్టుల నిర్మాణాల్లో చిన్న చిన్న లోపాలుండటం ప్రపంచంలో కొత్తేమీ కాదు. ఏపీలో పోలవరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. మళ్లీ కొత్తది కడుతున్నారే తప్ప సీబీఐ విచారణలు జరిపించలేదు. ప్రజాధనం దుర్వినియోగమైతే బాధ్యులను గుర్తించి శిక్షించడంలో తప్పులేదు. కానీ, ఆ పేరుతో రాజకీయ, వ్యక్తిగత కక్షలు తీర్చుకుంటామంటే అది అభివృద్ధిని అపహాస్యం చేయడమే అవుతుంది ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మరోసారి మననం చేసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే అది శ్రీరాంసాగర్ వలెనో, నాగార్జునసాగర్ వలెనో ఏక ప్రాజెక్టు కాదు. ఇది పలు ప్రాజెక్టుల సమాహారం. కాళేశ్వరం గొలుసుకట్టు ఎత్తిపోతల పథకాల హారం లాంటిది. రిజర్వాయర్లలో నీటిని నిల్వచేసి, ఎత్తిపోతల పథకాల ద్వారా వాటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం. దిగువన పోతున్న గోదావరిని ఎగువన ఉన్న హైదరాబాద్ వరకు ఎత్తిపోయడం, ఇందుకోసం పలుచోట్ల రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాలు నిర్మించడం పెద్ద ఇంజినీరింగ్ అద్భుతం. అందుకే ఈ ప్రాజెక్టు ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల పథకంగా గుర్తింపు పొందింది. ఈ మహోన్నత ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న మేడిగడ్డ ప్రాజెక్టులో రెండు పిల్లర్లు పగుళ్లు రావడంతో ప్రస్తుతం రాద్ధాంతం నడుస్తున్నది. రూ.350 కోట్లు వెచ్చించి దీనికి మరమ్మతు చేయిస్తామని నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థ అయిన ఎల్ అండ్ టీ కంపెనీ ముందుకు వచ్చింది. దానిపై దృష్టి పెట్టకుండా ఏడాదిగా అవినీతి, దర్యాప్తులు, కేసులంటూ కాలయాపన చేయడం ఎందుకో సామాన్యులకు అర్థం కావడం లేదు. ఇంత భారీ నిర్మాణంలో ఎక్కడైనా ఒకటి రెండు తప్పులు జరిగితే వాటిపై సంబంధిత ఇంజినీర్లపైనో, అధికారులపైనో చర్యలు తీసుకోకుండా ఏకంగా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిపైనే దర్యాప్తునకు ఆదేశించడం విస్మయం కలిగించే విషయం. మాజీ మంత్రి హరీశ్‌రావుపైనా సీబీఐ కేసు పెట్టాలని కాంగ్రెస్ సిఫారసు చేసింది. తగిన పరిశీలనలు జరుపకుండా హడావుడిగా ప్రాజెక్టు పనులపై నిర్ణయాలు తీసుకున్నారన్నది కేసీఆర్‌పై ఉన్న ప్రధాన ఆరోపణ. ఇక్కడ తెలంగాణ ఉద్యమాన్ని ఒకసారి యాది చేసుకోవాలి. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ప్రత్యేక తెలంగాణ

ఉద్యమం వచ్చింది. తెలంగాణ సాధించిన తర్వాత యుద్ధ ప్రాతిపదికన ఆ లక్ష్యాలను సాధించుకోవాలన్న ఆశ, ఆశయం ఉద్యమనేతకు ఉండవా? అందుకే కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టు నిర్మాణాన్ని కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈలోగా ఎత్తిపోతల కోసం అవసరమైన విద్యుత్తు ఉత్పాదనపై దృష్టిపెట్టారు. మరోవైపు అత్యధికంగా నీటిని ఎత్తిపోయడానికి అవకాశాలు ఏమిటా అని మేధావులతో కలిసి ఆలోచనలు చేశారు. అందులో భాగమే ప్రాజెక్టుల రీ డిజైనింగ్. ప్రతిపాదనలకే పరిమితమైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు దుమ్ముదులిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై ఆనకట్ట నిర్మించి అక్కడినుంచి రామగుండం సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీరు నింపాలన్నది ఆ ప్రాజెక్టు సారాంశం. ప్రాణహితలో తగినంతగా నీళ్లు లేకపోవడం, ముంపు విషయమై పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి అభ్యంతరాలు రావడం, సింగరేణి బొగ్గు గనులున్న ప్రాంతాల మీదుగా కాల్వ తవ్వాల్సి ఉండటంతో అది అంత అనువైనది కాదని భావించారు. అందుకే ప్రాణహిత, గోదావరి సంగమ ప్రాంతమైన కాళేశ్వరం వద్ద ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. అది తుమ్మిడిహట్టికి 116 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. తుమ్మిడిహట్టి తర్వాత ప్రాణహిత నదిలో చెలిమెల వాగుతో పాటు, మరికొన్ని వాగులు, వంకలు కలవడంతో నీటి లభ్యత పెరిగింది. కట్టినదేదో భారీగానే ఉండాలని భావించి గొలుసుకట్టు రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాలకు రూపకల్పన చేశారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, వరంగల్, నల్లగొండ జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి నీరందించాలని రూపకల్పన చేశారు. హైదరాబాద్‌లోని మూసీలో గోదావరి నీరు కలిస్తే అనంతరం అది కృష్ణలో కలిసినట్టే. ఇంత తాపత్రయం పడటమే కేసీఆర్ చేసిన నేరమైంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్ల రుణం తీసుకొచ్చారని ప్రభుత్వమే చెప్తున్నది. రుణం ఇచ్చినవాటిలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా ఉన్నది. ఎటువంటి అనుమతులు, ధ్రువీకరణలు లేకుంటే ఇన్ని కోట్ల రుణం వస్తుందా? అనుమతులు లేకపోవడం వల్ల ఏదో నష్టం జరిగిపోయిందని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడానికే. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్న నమ్మకంతోనే ఇంత భారీగా రుణాలు ఇచ్చాయి. ప్రాజెక్టుల కోసం ఎక్కువ వడ్డీలకు రుణాలు తెచ్చారన్నది మరో ఆరోపణ. ఇచ్చిందెవరు? కేంద్ర సంస్థలు. అంటే తల్లి%% బిడ్డకు అప్పు ఇచ్చినట్టు లెక్క. దీనికోసం భయపడలా? వడ్డీ రేట్లు తగ్గించుకునే అవకాశాలే లేవా? అవసరమైతే మొత్తం రుణాన్నే రద్దుచేసే పరిస్థితి రాదా? విదేశాల నుంచి తీసుకువచ్చే రుణాలంటే భయపడాలి కానీ, కేంద్రం ఇచ్చే అప్పులతో ముప్పు ఏముంటుంది? దీనిపై సీబీఐ ఏమని దర్యాప్తు చేస్తుంది? కాళేశ్వరం కారణంగా మేలు జరగలేదని ఎవరైనా అనగలరా? వరిసాగు విస్తీర్ణం పెరుగుదలకు, నాణ్యమైన సన్నరకం ధాన్యాల ఉత్పత్తికి కాళేశ్వరం సహకరించిందనే విషయం నిజం కాదా? రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇవ్వగలుగుతున్నారన్నా, ఫిలిప్పీన్, సింగపూర్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేయగలుగుతున్నారన్నా అందులో కాళేశ్వరం పాత్ర లేదంటారా?

రైతుల కడుపు కొట్టి కేసీఆర్ ఏదో కమీషన్లు తీసుకున్నారని ఆరోపణలు వింటుంటే కడుపులో దేవినట్టవుతున్నది. ఆయన రైతులకు మోసం చేయడం ఏమిటి? ఆయన నిజంగా 'రైతు బంధు' కాదా? రైతుల కోసం ఆయన చేయనిదేమిటి? ఆయన రూపొందించిన రైతుబంధు పథకం ఇప్పుడు కేంద్రం పీఎం

వైభవంగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు) పెంటపాడు మండలం అలంపురం టిబిఆర్ సైనిక్ స్కూల్లో టివిఆర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా బుధవారం టిబిఆర్ గ్రూప్ చైర్మన్ భోగేశ్వరరావు, పద్మావతి, టిబిఆర్ గ్రూప్ సిఇఓ రవికిరణ్, విశాలాక్షి దంపతులు లక్ష్మీ గణపతి హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం భజన, బుర్రకథ, కోలాటం, శ్రీనివాస కళ్యాణం ఆంటీ సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి హెూమంలో పాల్గొని గణేష్ ని ఆశీస్సులు పొందారు.

మంగళగిరి-తాడేపల్లి పట్టణం ఓడిఎఫ్ ధృవీకరణకు సన్నాహాలు

అక్షర విజేత మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ అలీం భాష పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతంగా ప్రకటించేందుకు చేపట్టిన చర్యలపై చర్చ జరిగింది. విస్తృత సర్వే ఆధారంగా పట్టణాన్ని తాత్కాలికంగా ఓడిఎఫ్‌గా గుర్తించారు. ఈ స్థితిని శాశ్వతంగా ధృవీకరించేందుకు ప్రజల సూచనలు, పరిశీలనలు కీలకమని అధికారులు తెలిపారు. ఇందుకోసం సెప్టెంబర్ 14వ తేదీ వరకు గడువు నిర్ణయించారు. ఈ కాలంలో ఎక్కడైనా బహిరంగ మలవిసర్జన జరిగిన సంఘటనలు గమనించినా, లేదా ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, వాటిని వ్రాతపూర్వకంగా లేదా హెల్ప్‌లైన్ నంబర్ 08645-295192కుతెలియజేయవలసిందిగా కోరారు. ప్రజల నుండి అందిన నివేదికలను పరిశీలించిన అనంతరం, సెప్టెంబర్ 15న ఓడిఎఫ్ స్థితిపై తుది ప్రకటన విడుదల కానుంది. ఎటువంటి సంఘటనలు నమోదు కాని పక్షంలో, పట్టణాన్ని శాశ్వతంగా ఓడిఎఫ్‌గా ప్రకటించి, ఉల్లంఘనలపై ప్రస్తుత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ అలీం భాష స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, శాశ్వత ఓడిఎఫ్ స్థితిలో నిలుపుటకు ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష విజ్ఞప్తి చేశారు.

అమ్మో రహదారి కాదు... యమపురికి దారి

అక్షరవిజేత,మెంటాడ : మెంటాడ మండలం జక్కువ గ్రామం నుండి దత్తిరాజేరు మండలం పెదమానాపురం సంత వరకు ప్రధాన రహదారి ప్రయాణికులకు ముప్పు తిప్పలు పెడుతుంది ఈ రహదారి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన మృత్యుమార్గంగా మారింది. అడుగుకొ గుంత, చినుకు పడితే చిన్న చెరువులను తలపిస్తూ ఉన్నది మోకాలు లోతున నీరు చేరడంతో అటువైపు వెళ్లే నడక దారి గ్రామవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటుగా వెళ్లిన వాహనాలు మరమ్మతులకు గురవుతు న్నాయి. కీలక మార్గం కావడం వలన భారీ వాహనాలు రావడంతో పూర్తిగా శిథిలమయింది గడిచిన ఆరేళ్లుగా ఈ రహదారి పూర్తిస్థాయి మరమ్మతులకు నోచుకోలేదు. రాత్రి వేళల్లో ఇక్కడ ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. దీంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నట్లు ఆయా ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుపై ఇబ్బంది కరంగా మారిన గుంతలు పోడ్చాలని వాహనాదారులు కోరుతున్నారు.

కూనేటిగెడ్డకు గండి..నీటమునిగిన పొలాలు

మాజీ ఉప ముఖ్యమంత్రి సందర్శన

అక్షరవిజేత,మెంటాడ : మండలంలోని కూనేటిగెడ్డకు గండిపడి సుమారు 20 ఎకరాల్లో వరిపంట నీటమునిగింది. కొద్దిరోజులుగా కురుస్తున్న మోస్తారు నుంచి భారీవర్షాలకు గట్టుతెగి గెడ్డనీరు దిగువనున్న వరిపొలాల్లోకి మోకాలిలోతున చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అక్కడి పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాగా, గెడ్డ గట్టు బలహీనంగా ఉన్నందున ప్రతి ఏటా వర్షాకాలంలో ఈసమస్య తలెత్తుతోందని, వైసీపీ ప్రభుత్వ హయాంలో గడపగడపకు కార్యక్రమంలో విషయాన్ని ఆపార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి వదిలేశారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

అనారోగ్యం చేస్తే అంబులెన్స్ కూడా రాక అవస్థలు పడుతున్న ప్రజలు

అక్షరవిజేత,మెంటాడ : తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు జగన్నాధపురం తదితర సుమారు 6 గ్రామాల ప్రజలు చంపావతి నదిని దాటే సౌకర్యం లేక ఆయా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చంపావతిపై నిర్మించిన కలవర్టు కొట్టుకొనిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా వస్తులపడ్డారు. ఎటువంటి అనారోగ్యం చేసిన అంబులెన్స్ సౌకర్యం కూడా లేదని ప్రజలు వాపోతున్నారు బుధవారం విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ అరుణ్ కుమారి ఆ కలవర్టు రహదారిని పరిశీలించారు ఇకనైనా శాశ్వతంగా ఉండే రహదారిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మండలంలో ఉన్న బడేవలస రైతులవరి పొలాలపై కూనేరు గేడ్డ గండి పడటంతో వరి పొలాలపై ఇసుక మేరలు వేలంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు.

ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగు వారికి దారిచూపిన వ్యక్తి పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు గారి స్మృతివనం ఏర్పాటుకు అన్ని విధాల సహకరిస్తాం

విగ్రహం ఏర్పాటు కేవలం కమిట్ మెంట్ మాత్రమే కాదు.. నాకో ఎమోషన్!

ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని అనుకున్నది సాధించాలి

అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, స్మృతివనం, ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

అక్షర విజేత అమరావతి: ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగువారి దారిచూపిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారని, పొట్టి శ్రీరాములు గారి స్మృతివనం ఏర్పాటుకు అన్ని విధాల సహకారం అందిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతిలోని తుళ్లూరు-పెదపరిమి మధ్య ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల విస్తీర్ణంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మృతివనం నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. పొట్టి శ్రీరాములు గారిపై రూపొందించిన ఏవీని వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి లోకేష్ ప్రసంగిస్తూ.. వాసవీమాతాకి జై. మహాత్మాగాంధీ గారు దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు గారు తెలుగుజాతికి గుర్తింపు సాధించిన వ్యక్తి. గాంధీ గారిని ఫాదర్ ఆఫ్ నేషన్ అంటే.. పొట్టి శ్రీరాములు గారిని ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అంటారు. కొన్నిదీపాలు వెలుగునిస్తాయి. కొన్ని దీపాలు దారిచూపిస్తాయి. ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగు ప్రజల కోసం దారిచూపించిన దీపం పొట్టి శ్రీరాములు గారు. ఈ రోజు ఆయన 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకోసం మనందరం శంకుస్థాపన చేసేందుకు వచ్చాం. విగ్రహంతో పాటు ఆడిటోరియం, మెమోరియల్, మ్యూజియం, మినీ థియేటర్ ను 6.8 ఎకరాల్లో మన అమరావతి ప్రజా రాజధానిలో ఏర్పాటుచేసేందుకు ఇక్కడకు విచ్చేశాం.



పొట్టి శ్రీరాములు గారి ప్రాణత్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది

కేవలం విగ్రహం ఏర్పాటు మాత్రమే కాకుండా.. మొత్తం ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని డూండి రాకేష్ ను కోరుతున్నా. 58 అడుగుల విగ్రహం ఎందుకు అని మనం అనుకోవచ్చు. దీనివెనుక చరిత్ర ఉంది. పొట్టి శ్రీరాములు గారు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఆయన ప్రాణత్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. దీంతో పాటు నెహ్రూ గారు ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటుచేశారు. ఆ కమిషన్ వల్ల తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు కూడా ఏర్పడ్డాయి. పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాలు మనదేశంలో ఏర్పడ్డాయి.

సమాజంలో మార్పు కోసం అహర్నిశలు పోరాడారు

ఆయన ఆమరణ నిరాహార దీక్ష వల్ల దేశంలోనే పెను మార్పులువచ్చాయి. ఆయన కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసమే పోరాడలేదు. సమాజంలో మార్పు కోసం అహర్నిశలు పోరాడారు. మన దళిత సోదరులు ఆలయ ప్రవేశం కోసం పోరాడారు. వివిధ సామాజిక అంశాలపై ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. ఆయన ఏకంగా సబర్మతి ఆశ్రమానికి వెళ్లి గాంధీ తాత దగ్గర నుంచి అహింసను ఆయుధంగా చేసుకున్నారు. గాంధీ తాతనే పొట్టి శ్రీరాములు లాంటివారు పది మంది ఉంటే చాలు.. దేశానికి స్వాతంత్ర్యం ఒక్క ఏడాదిలోనే వచ్చేదని చెప్పారు.

నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితం త్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారు

నాలా లాంటి చాలా మంది మార్కుల కోసం పొట్టి శ్రీరాములు గారి గురించి పాఠ్యాంశాల్లో చదువుకున్నాం. కానీ ఆయన చేసిన కార్యక్రమాల వెనుక ఎంతో ఆలోచన, త్యాగం ఉందని గమనించాలి. మనం చాలా నేర్చుకోవాల్సి ఉంది. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితం త్యాగం చేశారు. ఈ రోజు ఒక్క మార్కు తక్కువ వస్తే ఆత్మహత్యలు చేసుకునే రోజులు. పొట్టి శ్రీరాములు గారి దగ్గర నుంచి పట్టుదల, కమిట్ మెంట్ నేర్చుకోవాలి. మనం ఏదైనా సాధించాలనుకుంటే తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక ఉంటుంది. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో చూశాం. ఆయన దీక్షకు కూర్చొన్నప్పుడు చాలామంది రాలేదు. ఎప్పుడైతే ఆయన ఆరోగ్యం క్షీణించడం మొదలుపెట్టిందో ఆంధ్ర రాష్ట్రం మొత్తం ఆయన వెనుక వచ్చింది. చివరకు అంత్యక్రియలకు కూడా ఎవరినీ రానివ్వకుండా చేస్తే ఆనాటి పెద్దలు చేసే పరిస్థితి.

పొట్టి శ్రీరాములు గారిని స్ఫూర్తిగా తీసుకుని అనుకున్నది సాధించాలి

ఇన్ని దశాబ్దాలైనా ఈ రోజు ఆయన్ను గుర్తుచేసుకుంటున్నామంటే.. ఆయన చేసిన త్యాగం వల్లే. మనం ఏ కార్యక్రమం చేసిన ఆయన్ను గుర్తుచేసుకోవాలి. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని మనం అనుకున్నది సాధించాలి. పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుకుంటున్నప్పుడు ఆర్యవైశ్య సామాజిక వర్గం నుంచి కొణిజేటి రోశయ్య గారు నాకు గుర్తుకువస్తారు. రోశయ్య తాత ఎప్పుడైతే గవర్నర్ అయ్యారో ఏడాదికోసారి ఆయనతో మాట్లాడేవాడిని. రాజకీయాల్లో మీరు లేని లోటు తెలుస్తోందని ఆయనతో చెప్పా. మిమ్మల్ని చూసి పెరిగానని, ఏవిధంగా అసెంబ్లీలో పోరాడారో.. రాజశేఖర్ రెడ్డి గారికి, చంద్రబాబు గారికి మధ్య యుద్ధం జరుగుతుందంటే ఒక్కమాటతో దానిని చల్లబరిచేవారు, అది మీ గొప్పతనం, రాజకీయాల్లో ఇప్పుడు లేకుండా పోయిందని చెప్పాను.

పొట్టి శ్రీరాములు గారి చరిత్రపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉంది

రాష్ట్రం కోసం చాలా మంది పనిచేశారు. వారిని మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు స్మృతివనం ద్వారా మనం కేవలం వీడియోస్, ఫోటోస్ మాత్రమే కాకుండా ఒక చైయిర్ కూడా ఏర్పాటుచేసి పొట్టి శ్రీరాములు గారు సమాజానికి ఏవిధంగా పనిచేశారో, దానిపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉంది. దానికి వేదికపై ఉన్న పెద్దల సహకారం కోరుతున్నా. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో పెద్దగా ఫోటోలు లేవు. ఆయన ఫోటోలన్నీ సేకరించాలి. లైబ్రరీ నుంచి బుక్స్ తీసుకువచ్చి వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. స్మృతివనం నిర్మించడమే కాదు.. ఒక చైయిర్ ఏర్పాటుచేసి ఆయన చరిత్రపై రీసెర్చ్ కూడా చేయాల్సిన అవసరం ఉంది.

విగ్రహం ఏర్పాటు కేవలం కమిట్ మెంట్ మాత్రమే కాదు.. నాకో ఎమోషన్!

పాదయాత్ర చేస్తున్నప్పుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుచేయాలని ఆర్యవైశ్య సోదరులు కోరారు. అప్పుడే హామీ ఇవ్వడం జరిగింది. ఇది కమిట్ మెంట్ మాత్రమే కాదు.. ఇది నాకో ఎమోషన్. చేయాలనే తపన. పాదయాత్రలో మిమ్మల్ని కలిసిన తర్వాతనే ఆయన గురించి తెలుసుకున్నాను. అందుకే ఒక ఎమోషన్ తో మేం అందరం పనిచేస్తున్నాం. అన్నిరకాలుగా ట్రస్ట్ కు మేం సహకరిస్తాం, నిలబడతాం. కలిసికట్టుగా ముందుకు వెళ్లి ఎవరూ ఊహించనట్లుగా అద్భుతమైన స్మృతివనం ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. అమర్ రహే పొట్టి శ్రీరాములు గారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ.. అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రతిష్టించాలని, ఆడిటోరియం నిర్మించాలని చంద్రబాబు గారిని, మంత్రి నారా లోకేష్ ను కోరిన వెంటనే అంగీకరించారు. ఆ బాధ్యతను మంత్రి నారాయణ గారు మీద వేసుకుని సీఆర్డీయే అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించారు. వాసవీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరితే చంద్రబాబు గారిని ఒప్పించి, పెనుగొండ పంపించి పట్టువస్త్రాలు సమర్పించిన ఘనత ఎన్డీయే కూటమిది. పొట్టి శ్రీరాములు గారి కాంస్య విగ్రహం కోసం అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాల స్థలం కేటాయించారు. రాబోయే మార్చి 16న 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ గారితో ఆవిష్కరింపజేస్తామని మాట ఇస్తున్నా. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... మంత్రి లోకేష్ గారు గేమ్ చేంజర్. పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఆవిష్కరించాలని రాకేష్ గారికి ఆలోచన రావడం గొప్ప విషయం. ఇందుకు ధన్యవాదాలు. మా టీజీవీ గ్రూప్ తరపున మొదటి విరాళం రూ.కోటి అందిస్తున్నాం. ఇతర ఏ సహకారం కావాలన్నా అందిస్తాం. గత ఎన్నికల్లో 95 శాతం మంది ఆర్యవైశ్యులు కూటమికి ఓటేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా నాకు కూడా మంచి శాఖ కేటాయించి గుర్తింపు ఇచ్చారు. మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ.. హరిజనుల కోసం పొట్టి శ్రీరాములు గారు ఉద్యమాలు చేశారు. 58 రోజుల పాటు నిరాహార దీక్ష ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారు. అలాంటి వ్యక్తికి విగ్రహం ఏర్పాటుచేయాలని లోకేష్ గారు సీఎం గారికి చెప్పగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. 6.8 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2026 మార్చి 16 నాటికి స్మృతివనం నిర్మాణం పూర్తిచేస్తామని చెబుతున్నారు. సీఆర్డీయే తరపున అన్ని విధాల సహకారం అందిస్తాం. అనంతరం పొట్టి శ్రీరాములు గారి వారసులు నలుగురిని స్టేజి పైకి ఆహ్వానించి మంత్రి లోకేష్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంత్రి లోకేష్ కు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పొట్టి శ్రీరాములు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, టీజీ భరత్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ

ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ

5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు

పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన

2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

అక్షర విజేత అమరావతి,: స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

స్థానిక సంస్థల స్వయం సమృద్ధే లక్ష్యంగా

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలి.' అన్నారు.

ఆదాయాలు-బకాయిల లెక్కలు తేల్చండి: డెప్యూటీ సీఎం

2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్-రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది.

విద్యుత్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వం

జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం చైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కి నో చెబుదాం - డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం. ఎస్పి

విద్యార్థులలో స్వీయ నియంత్రణ,
మంచి స్నేహబంధం చాల అవసరం.
సీఐ టూ టౌన్.
మహిళ భద్రత,డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు పై
అవగాహన కల్పిస్తున్న గార, టూ టౌన్ పోలీసులు.

అక్షర విజేత శ్రీకాకుళం: డ్రగ్స్ కి నో చెప్పి డ్రగ్స్ రహిత సమాజం తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా పోలీసులు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం శ్రీకాకుళం రెండువ, గార పోలీసు స్టేషన్ పోలీసు అధికారులు వారు పరిధిలోని కళాశాలలు,పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు గంజాయి వంటి మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలు, మహిళ భద్రత, సైబర్ నేరాలు పై డ్రగ్స్ వద్దు బ్రో,నారీ శక్తి,సంకల్పం అనే కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గార ఎస్సై గంగా రాజు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం అత్యంత అవసరం.యువతలో ప్రతిభను పెంపొందించేది విద్య కానీ డ్రగ్స్ కాదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.టూ టౌన్ సీఐ ఈశ్వరరావు మాట్లాడుతూ మంచి చదువుతో, క్రీడలతో, సృజనాత్మకతతో జీవితాన్ని రూపొందించుకోవలన్నారు.విద్యార్థులలో స్వీయ నియంత్రణ,మంచి స్నేహబంధం,మంచి విజయానికి ప్రాముఖ్యతను చూపుతాయని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

సామాజిక బాధ్యతగా పరిశుభ్రత పాటించాలి

అక్షర విజేత శ్రీకాకుళం జిల్లా: టెక్కలి, ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇంటి పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. పట్టణంలోని భైరవీధిలో పారిశుద్ధ్య నిర్వహణను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇళ్ళ ముందు మురుగు కాలువల్లో చెత్తాచెదారం పడి మురుగు నీరు వెళ్లకుండా ఉండడాన్ని గమనించారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు చెత్త సేకరణకు ఇంటింటికి వస్తున్నది, లేనిది ప్రజలను అడిగి ఆరా తీశారు. వీధి కూడలి వరకు వచ్చి పారిశుద్ధ్య కార్మికులు వెళ్లిపోతున్నారని, వచ్చే సమయం తెలియక చెత్త అందజేయలేకపోతున్నామని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు తెలిసే విధంగా వీధి చివరి వరకు వెళ్ళి చెత్త సేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువల్లో చెత్తా పేరుకుపోవడం వలన నిలిచిన మురుగు నీటిలో లార్వా వృద్ధి చెంది దోమల కారణంగా విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడతారని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించకపోతే కలిగే అనర్థాలను కలెక్టర్ వివరించారు. అందరూ సామాజిక బాధ్యతతో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను అందించేలా చైతన్యం కలిగిఉండాలని కోరారు. వారం రోజుల్లో మళ్ళీ వీధిలో పర్యటిస్తానని వీధిలో పారిశుద్ధ్యం మెరుగుపడేలా స్పష్టంగా కనిపించాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవన అనుమతులు ఉన్నవి,లేనిది పరిశీలించి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పట్టణంలోని ఆయా ప్రాంతాలను అప్పగించిన పారిశుధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా పర్యవేక్షించాలని పిఓపిఆర్డి ని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనీ సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డీఎల్ డీ ఓ అలివేలు, ఈ ఓ పి ఆర్ డి గోపి బాల, డి ఎల్ పి వో ఐ .వి. రమణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, పారిశుధ్య కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎన్.ఎస్.వి.నగరం రెవెన్యూ గ్రామంలో పొలం పిలుస్తుంది.. సామూహిక ఎలుకుల నిర్మూలన పై రైతులకు అవగాహన..

అక్షర విజేత కోటనందూరు. : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం ఎన్ ఎస్ వి నగరం లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, మరియు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం తుని మండలం లో ఉన్న అన్ని రైతు సేవ కేంద్రాలుయందు 39 కేజీలు బ్రో మో డయోలిన్ అనే మందును 96% నూకలు రెండు శాతం నూనె రెండు శాతం మందు కలిపిన మిశ్రమమును పొట్లాలు గా చేసి రైతులకు పంపిణీ చేసి అలాగే వరి పొలాల్లో ఎలుకలు చేసిన బొరియలను గుర్తించి బోరియలు యందు పెట్టించడం జరిగినది, సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమములో భాగంగా తుని మండలంలో 9700 ఎకరాములకు సుమారుగా 39 కేజీలు మందును పంపిణీ చేసి ఉన్నారు , ఎలుకలను ఎప్పుడూ కూడా సామూహికంగా నిర్మూలన చేసినప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుందని వ్యవసాయ అధికారి వారు రైతులందరికీ తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది రైతులు వ్యవసాయ అధికారి కె.వి.శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్సీని సందర్శించిన ఎయిమ్స్ మెడికల్ విద్యార్థులు...

అక్షర విజేత మంగళగిరి: గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ ని బుధవారం ఎయిమ్స్ ఎంబీబీఎస్ విద్యార్థులు సందర్శించారు. అర్బన్ పరిధిలోని యూపీహెచ్సీల పనితీరు పరిశీలించి, యూపీహెచ్సీ ద్వారా ఎన్ని రకాల సేవలు అందిస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష యూపీహెచ్సీలో అందించే సేవల గురించి మెడికల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ సిఎఫ్ఎం ఎస్ఆర్ రెమ్య మేరీ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల మహమ్మారినుండి తన బిడ్డను కాపాడుకునేందుకు ప్రతీ తల్లీ ఒక అంబాసిడరే...

కే ఎల్ యు యూనివర్సిటీ లో మాదకద్రవ్యాల (డ్రగ్స్)పై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం

ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, ఐపిఎస్. ను సత్కరిస్తున్న కెఎల్ యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ కెఆర్ఎస్. ప్రసాద్ తదితరులు..

గుంటూరు జిల్లా అదనపు ఎస్పి ఎటిఎస్.రవికుమార్ ను సత్కరిస్తున్న కెఎల్ యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ కెఆర్ఎస్. ప్రసాద్ తదితరులు..

సదస్సులో ప్రసంగిస్తున్న గుంటూరు జిల్లా అదనపు ఎస్పి ఎటిఎస్.రవికుమార్

సదస్సులో ప్రసంగిస్తున్న కెఎల్ యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు.

అక్షర విజేత వడ్డేశ్వరం : తాడేపల్లి వడ్డేశ్వరం లోని కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా ఏపి ఈగల్ చీఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ ఆకే.రవికృష్ణ,ఐపిఎస్.హాజరైనారు. ఈ కార్యక్రమము లో ఈగల్ చీఫ్ ఐజి ఆకే.రవికృష్ణ, ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇపుడు మీ విద్యా ప్రయాణం లో కొత్త ఆరంభం మొదలైందని అని తెలుపుతూ మీ కలల దిశగా అడుగులు వేసే సమయం వచ్చిందని తెలిపారు. మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం మరియు వాటి ప్రమాదాల గురించి విద్యార్థి, విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ముఖ్యంగా యువత లో మాదకద్రవ్యాల అలవాటు ఒక పెద్ద సవాలుగా మారిందని, మొదట స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తి తో మత్తుపదార్థాలతో మొదలై తర్వాత డ్రగ్స్ కి బానిసై జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, ఒకసారి ఈ చీకటి లోకంలోకి అడుగు పెట్టాక, బయటకు రావడం చాలా కష్టం అని తెలిపారు. ప్రభుత్వం, పోలీసులు, మరియు సమాజం కలిసి ఈ సమస్య నుండి అధిగమించే దిశ గా పయనిస్తూ మాదకద్రవ్యాలను అరికడుతున్నామని, అదే విధంగ విద్యార్థులు "డ్రగ్స్ ఒద్దు బ్రో " అనే నినాదం తో ముందుకు సాగి రాబోవు తరాలకి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఏపి ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుటకు ఈగల్ (ఈగాలే ఎలితే ఏంటి నారకోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోరసెమెంట్) వ్యవస్థను తీసుకువచ్చి ఏపి లో గంజాయి సాగు పూర్తిగా అరికట్టడం జరిగిందని తెలిపారు.ఒడిస్సా లోని 5 జిల్లాల నుండి ఏపి లోకి గంజాయి రావాణా జరుగుతుందని, దీనిని అరికట్టుటకు ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇటీవల విజయవాడ లో ఇంజనీరింగ్ చదివే ఒక అమ్మాయి మరొక అబ్బాయి తో కలిసి బెంగుళూరు వెళ్ళి అక్కడి నుండి మ్డమా.., %ూాణ% డ్రగ్స్ తీసుకొని విశాఖపట్నం వస్తుండగా పోలీసులకు దొరికి జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. %చీణూా% చట్టం 1985 ఇపుడు మరింత కఠినతరం చేయడం జరిగిందని ఈ చట్టం కింద నేరం చేసిన వారికి 10 నుండి 20 సంవత్సరముల వరకు శిక్ష పడే అవకాసం ఉందని అట్టి వారి పై ఆర్థిక దర్యాప్తు (ఫైనాన్సియల్ ఇన్వెస్టిగేషన్) జరిపి ముద్దాయి మరియు వారి బంధువులు, సంబంధికుల బ్యాంక్ ఖాతాలు, స్థిరాస్తులు, వాహనాలు మరియు ఇతర ఆర్థిక వనరులపై దర్యాప్తు చేసి అక్రమ సొమ్మును గుర్తించి సీజ్ (జప్తు) చేయడం జరుగుతుంది తెలిపారు. అదే విధంగా పిట్.న్ డిపిస్ యాక్ట్ (ప్రెవేన్షన్ అఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ %చీణూా%... న్ డి పి స్ యాక్ట్, 1988) ప్రకారం మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాల పై నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనేవారిని ఒక సంవత్సరం వరకు నిర్బంధంలో ఉంచే అధికారం పోలీసు విభాగానికి ఉంటుందని తెలిపారు.పునరావృత నేరాలు లేదా పెద్ద స్థాయిలో మత్తు పదార్థాల రవాణా జరిపే వ్యక్తులపై ఈ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏపి లోని 70 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుని దృష్టి లో పెట్టుకొని 60,000 విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈగల్ క్లబ్ లో 4 గురు విద్యార్థులు, 4 విద్యార్థినిలు, 2 ఉపాధ్యాయులు కలిగి తమ విద్యాసంస్థల్లో గంజాయి, డ్రగ్స్ మూలాలు ఉన్నచో ఈగల్ లేదా పోలీసులకు సమాచారం ఇస్తారని తెలిపారు. ఈగల్ క్లబ్స్ ద్వారా టీచింగ్ లా కార్యక్రమము నిర్వహిస్తు దీనిలో ప్రధానంగా విద్యార్థులకు %చీణూా% చట్టం 1985 గురించి తెలియజేస్తూ గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ %చీణూా% చట్టం యొక్క తీవ్రత, శిక్ష కాలము, పాస్పోర్ట్ నిరాకరణ, ప్రభుత్వ/ ప్రైవేటు ఉద్యోగాల నిరాకరణ, స్టేట్ మరియు సెంట్రల్ క్రైమ్ రికార్డులైన సీసీటీన్స్/నిధాన్ సేవా పోర్టల్లో పేరు నమోదు మొదలగు వాటి పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ చైతన్యం పేరుతో ఏఎస్ఆర్ జిల్లాలో సుమారుగా 375 గ్రామాల్లో గంజాయి పంటను డ్రోన్ సర్వీలేన్స్ ద్వారా, కార్డెన్ సెర్చ్ క్యాంపెయన్స్, ఆల్టర్నేటివ్ క్రాప్స్ ద్వారా గంజాయి సాగ అరికట్టడం జరిగింది. గత సంవత్సరంలో గంజాయి సాగు రైతులకు షుమారు 46 లక్షల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది, ఈ సంవత్సరం ప్రభుత్వం 2 కోట్ల మొక్కలను పంపిణీ చేయాలని ప్రభత్వం నిర్ణయించుకుంది. ఆపరేషన్ చైతన్య ద్వారా మౌళికంగా రైతులలో మార్పు తీసుకువచ్చి గంజాయి సాగు లేకుండా ఏఎస్ఆర్ జిల్లాలోని ప్రతి రైతు కూడా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్ర మీదగా వెళ్ళు రైళ్ళు అన్నిటిని కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ఆపరేషన్ గరుడ లో భాగంగా మెడికల్ షాప్స్ లో ఓటిసి డ్రగ్స్ (ఓవర్ ది కౌంట్) కి ప్రిస్క్రిప్షన్ అవసరం లేదు, %చీ=ఽ%డ్రగ్స్ విత్తౌట్ ప్రిసిప్షన్ అమ్మకూడదు దానిని ఓపియోడ్స్ అంటారు. ఓపియోడ్స్ అబ్యూజ్ లో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలో ఉన్నది.దీనిని అధిగమించడానికి చర్యలు చేపడుతున్నాం.ఆంధ్రప్రదేశ్ పోలీస్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఈగల్ అందరు కలిసి ప్రత్యేకంగా ఆపరేషన్ గరుడ ప్రారంభించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఎవరైతే ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్ అమ్ముతున్నారు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 అమలు చేయడం జరిగుచున్నదని తెలిపారు.ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ - టొబాకో ఫ్రీ విద్యాసంస్థలు 100 యార్డ్స్ పరిధిలో పొగాకు ఉత్పత్తులు సిగరెట్లు నిషేధం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా 25 వేల ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించాం. 56 లక్షల జరిమానాలు విధించడం జరిగింది. కోప్టా చట్టం ప్రకారం ఎక్కడ కూడా విద్యార్థులు పొగాకుకి సిగరెట్లకి బానిస అవ్వకూడదు, సిగరెట్టు డ్రగ్స్ కి సంబంధం ఏంటి అంటే ఎవరైతే చిన్న వయసులో పొగాకు సిగరెట్లు అలవాటు పడతారో వాళ్ళ డొపమైన్స్/ఆలోచనలు పెరిగి వాళ్లలో ఎక్కువమంది గంజాయికి లేదా సింథటిక్ డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యయనాలు చెప్తున్నాయని తెలిపారు. కాబట్టి పొగాకు ఉత్పత్తుల విద్యాసంస్థల వద్ద 100 యార్డులు పరిధిలో పొగాకు ఉత్పత్తులు దొరకకూడదనే ఆలోచన తో రాష్ట్రంలో ఉన్న టీచర్లు అందరికి కూడా మేము విజ్ఞప్తి చేసింది ఏమనగా విద్యాసంస్థల సరిహద్దులు చూసుకోండి 1 9 7 2 కి సమాచారం అందించండి లేక లోకల్ పోలీస్ కు సమాచారం అందించండి. మీ ప్రాంతంలో గంజాయి ఉన్నా, ఉందని అనుమానం వచ్చినా 1 9 7 2 కి సమాచారం అందించండి. రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లిని కూడా విజ్ఞప్తి చేసేదేమనగా మీ పిల్లల పై దృష్టి పెట్టండి. ఒకవేళ వాళ్ళు అర్ధరాత్రి ఇంటికి వస్తున్న, చదువులో వెనుకబడుతున్న, ఒంటరిగా గదిలో లేక బాత్రూంలో ఎక్కువసేపు గడుపుతున్న అనుమానించండి. వారిని రక్షించుకోవడం కోసం అనుమానించడంలో తప్పు కాదు అదేవిధంగా వారు లేనప్పుడు వాళ్ళ గదిని కూడా పరిశీలించండి అనుమానాస్పదంగా ఏదన్న పౌడర్ గాని వీడు గాని ఆకులు గానీ దొరికితే కనుక 1 9 7 2 కి సమాచారం అందించండి. మా సలహాలు సూచనలు తప్పకుండా తీసుకోవాల్సిందిగా ప్రతి తల్లికి విజ్ఞప్తి చేస్తున్నాం. గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పి ఎటివి.రవి కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాల గురించి అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలనికోరారు.గంజాయి కేసులో అరెస్టు అయిన వారిని నేరస్తులుగా జీవిత కాలంపాటు గుర్తింపు కలిగి ఉంటారని తెలిపారు. ఎవరైనా ఇతర దేశాలు వెళ్లాలనుకునే వారు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయించిన వారికి, వినియోగించిన వారికి ప్రత్యేకమైన సెక్షన్ల ద్వారా శిక్షలు ఉంటాయని తెలిపారు. గంజాయి వినియోగిస్తున్న వారి సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. వర్శిటీ రాజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ వర్శిటీలో ఎటువంటి ర్యాగింగ్ లేకుండా ప్రతీ విద్యార్థి ఎంతో సంతోషంగా,భద్రంగాఉంటున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలను నివారించడంలో తమ విద్యార్థులు అన్ని విదాలుగా పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమము లో గుంటూరు లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పి రవి కుమార్ కాలేజీ రిజిస్ట్రార్ సుబ్బారావు డీన్ ప్రసాద్ ఈగల్ డిఎస్పి సింగయ్య ఇన్స్పెక్టర్ విక్టర్ గారు,ఎస్ ఐ సునీల్ మరియు ఈగల్ సిబ్బంది మరియు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

చిలకలూరిపేటలోజన సైనికుల సంబరాలు

అక్షర విజేత చిలకలూరిపేట : జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. చిలకలూరిపేటలో కూడా యువ నాయకులు ఆధ్వర్యంలో జన సైనికులు పెద్ద ఎత్తున ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిలకలూరిపేట జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ తన కార్యాలయం వద్ద భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ కేక్‌ను కట్ చేసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జన సైనికులకు చరణ్ తేజ స్వయంగా కేక్ తినిపించారు.ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో జన సైనికులు పాల్గొని, తమ అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

జనసేన అధినేత జన్మదిన వేడుకలు...

మండల జనసేన అధికార ప్రతినిధి బచ్చు రమేష్

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండల పరిధిలోని శెట్టి సముద్రం గ్రామంలో మర్రిపాడు మండల జనసేన పార్టీ అధికార ప్రతినిధి బచ్చు రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో సుపరిపాలన అందిస్తూ ప్రజలకు అనునిత్యం అందుబాటలో ఉంటూ ప్రజా సమస్యల పట్ల తక్షణమే సత్వరమే పరిష్కార మార్గం చూపుతూ ప్రజలలో మమేకమై ప్రజా నాయకుడిగా అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజల యొక్క మన్ననలను పొందిన నాయకుడిగా నిలిచాడని ఆయన యొక్క జన్మదిన శుభ సందర్భంగా గ్రామంలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ జన్మదినం వేడుకలలో జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కె. కొట్టం మరియుకె.ఈ.చిన్నిపాలెం రెవిన్యూ గ్రామాలలో డ్రోన్ పై రైతులకు అవగాహన...

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమము.

వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.

అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం సాముహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమం కోటనందూరు మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కి.ఈ.చిన్నయ్యపాలెం మరియు కె.కొట్టం రెవిన్యూ గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగినది. వ్యవసాయ అధికారి కె.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎలుకుల వలన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 10 నుంచి 45 శాతం నష్టం జరుగుతుంది అని చెప్పారు . అలాగే ఎలుకుల నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి అని చెప్పారు.అవి 1,వేసవిలో లేదా దమ్ము సమయంలో గట్లను చెక్కి వాటి పరిమాణాన్ని తగ్గించాలి 2, గట్లపై కలుపుమొక్కలను తీసివేయాలి 3, పైరులో ప్రతి 8 అడుగులకు 12 అంగుళాల బాటలు తీయాలి. వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలోన్ మందును ఉచితంగా సరఫరా చేస్తున్నారు . ఈ మందును హెక్టరుకు 10 గ్రాములు బ్రోమోడయోలోన్ మందును వాడాలి. 100 గ్రాముల విషపు ఎర తయరీకి 2 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును 96 గ్రాముల నూకలు , 2 గ్రాముల నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రాములు చొప్పున పొట్టాలు కట్టి పెట్టాలి అని చెప్పారు. అలాగే డ్రోన్ ద్వారా మందును స్ప్రే చెయ్యడం డెమో రైతులందలకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారిలు పి.జగ్గ అప్పారావు, ఎన్. సురేష్ , విఏఏజ్యోతి మరియు గ్రామ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ తో విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరిగింది

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో భేటీలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొ. మైఖేల్ క్రెమర్

అక్షర విజేత అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త, యూనివర్సిటీ ఆఫ్ చికాగో ప్రొఫెసర్ మైఖేల్ క్రెమర్ ప్రశంసించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన సమావేశమయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో బృందం నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ సామర్థ్యం పెరిగిందని వివరించారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ఉపయోగించిన విద్యార్థులు కేవలం 17 నెలల్లోనే లేని పాఠశాలల విద్యార్థుల కంటే 2.25 రెట్లు అభ్యసన పురోగతిని సాధించారని వివరించారు. అన్ని తరగతుల విద్యార్థుల్లో, ముఖ్యంగా చిన్న తరగతుల విద్యార్థులలో ఈ పురోగతి స్పష్టంగా కనిపించిందని గణాంకాలతో సహా తెలియజేశారు. వినియోగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉండి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఇటీవల గుజరాత్ సమగ్రశిక్ష బృందం ఏపీలో పర్యటించి, అమలు తీరు సత్ఫలితాలు ఇస్తోందని, తమ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని చెప్పిన అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 2018లో 60 పాఠశాలల్లో ప్రారంభమైన కార్యక్రమం, ప్రస్తుతం 26 జిల్లాల్లోని 1,224 పాఠశాలలకు విస్తరించి, 3.25 లక్షల మందికి పైగా విద్యార్థులకు చేరువైందన్నారు. కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ సహకారంతో అమలవుతుండగా, కన్వే జీనియస్ టెక్నాలజీ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.

సమక్షంలో ఐ టీ సి బంగారు భవిష్యత్తు

నీటి వినియోగ దారుల సంఘ శిక్షణ కార్యక్రమం

రాయి సుబ్బారావు మరియూ గ్రామ పెద్దల సమక్షంలో

అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం పంచాయతి లో జరిగిన ఐ టీ సి బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో జాయింట్ డిప్యూటీ ప్రోగ్రాం ఐ టీ సి బైఫ్ ఆఫీసర్ పి. మంగరాజు, ప్రాజెక్ట్ ఇంజెనిర్ వీరేంద్ర, ఐ టీ సి రిప్రజెంట్ నాగరాజు ఆధ్వర్యంలోఐ టీ సి ద్వారా వచ్చే ఉచిత అవకాశాల గురించి వివరించారు చెరువుల తవ్వకాలు.పొలాల్లో ఉచితంగా మొక్కలు పెంపకలు.వరి పొలాల్లో పురుగు నివారణకు మందుల ద్వారా కాకుండా దోమ నివారణ కావలసిన గమ్ అట్టలను ఉపయోగించి దోమలను ఎలా నివారించాలో రైతులకు వివరించారు. ప్రతి రైతుకు గమ్ అట్టలను ఉచితంగా అందజేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి ఉచిత పథకాన్ని రైతులకు అందజేసే బాధ్యత మాది అన్నారు. ఐ.టీ. ఆర్ పి. ప్రకృతి వ్యవసాయ సిబంది ఐ.టి.ఆర్పి. ప్రకృతి వ్యవసాయ నాగలక్ష్మి. కృత్రిమ ఎరువుల బదులు ప్రకృతి సిద్ధమైన ఉపయోగించి వ్యవసాయ దిగుబడులను పెంచుకోవలసిందిగా సూచించారు. తక్కువ ఖర్చుతో జీవామృతం ఎలా తయారు చేసుకోవాలో వివరించి పంట దిగుబదులను ఎలా పెంచుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న వ్యవసాయదారులు నెరసు నరసింహారావు, మామిళ్ళ అప్పారావు, గంధం పద్మారావు, గోళ్ళ గంగరాజు, మామిళ్ళ బలరాం, మామిళ్ళ రాము,రాయి రాంబాబు, మేకల సత్తిబాబు, మంగరాజు, పంది శ్రీను, కూరాకుల మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

భాజపా "సారథ్యం" సభకు తరలిన బిజెపి శ్రేణులు,

అక్షర విజేత జీలుగుమిల్లి.: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు బుధవారం ఏలూరులో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) ఆధ్వర్యంలో జరిగిన సారథ్యం సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విచ్చేసిన సందర్భంగా మండలం నుండి పెద్ద ఎత్తున భాజపా శ్రేణులను తరలించినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చాట్రాతి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఈ సారథ్యం సభలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏలూరు జిల్లాలో అనేక పరిశ్రమలు స్థాపించి జిల్లాను ప్రగతి పథంలో జిల్లాలో ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని మాధవ్ భరోసా ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో త్వరలో పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపినట్లు ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తరలి వెళ్ళిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, కొండపల్లి ప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, భీమిరెడ్డి సత్య వరప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పైడిమర్ల కోటిరెడ్డి, వీరంకి బాలు, ఊడ శ్రీనివాస్, కేతిరెడ్డి రాజకుమారి, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

కోటనందూరులో వైఎస్ఆర్సిపి పార్టీ పటిష్టంగానే ఉంది....

కోటనందూరు గ్రామంవైసిపి నాయకులు.

అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ పటిష్టంగానే ఉందని, ఐక్యమత్యంతో ముందుకు కొనసాగుతున్నామని, తెలుగుదేశం పార్టీ నాయకులు రైతు సమస్యల మీద దృష్టి సారించి ఎరువులు కొరత లేకుండా చూడాలని వైఎస్ఆర్సిపి నాయకులు కోటనందూరు సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు మరియు మండల ఉపాధ్యక్షులు కొరుప్రోలు రమణమ్మ కృష్ణ అన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరు వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో వైసీపీ కార్యకర్తలు 200 కుటుంబాలు జాయిన్ అయ్యారని చెప్పడం అవాస్తవమని వాళ్లంతా టిడిపి సానుభూతిపరులని మా పార్టీ పటిష్టంగానే ఉందని స్పష్టం చేశారు. మేమంతా వైసిపి పార్టీలో కొనసాగుతున్నామని మాజీ మంత్రి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా నాయకత్వంలో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మా సత్తా చాటుతామని అన్నారు. రైతులకు సాగునీరు అందడం లేదని తాండవ నదిలో గ్రోయన్లు పటిష్టం చేయాలని, కోటనందూరు రైతులకు ఎరువులు అందడం లేదని, రైతులకు ఎరువులు కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు.

భారత్‌తో కలిసే ఉన్నాం.. కానీ: టారిఫ్‌ల వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత్‌తో సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో కలిసి ఉన్నామంటూనే.. తమపై భారీగా సుంకాలు విధిస్తుందంటూ ఆరోపణలు చేశారు మంగళవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఓవెల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము భారత్ తో కలిసే ఉన్నామన్నారు. ఇరుదేశాల మధ్య దీర్ఘకాలంగా ఉన్న ఆర్థిక సంబంధాలు ఏకపక్షంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. తాను అధికారం చేపట్టిన తర్వాత అందులో మార్పు వచ్చిందన్నారు. ఈసందర్భంగా యూఎస్ దిగుమతులపై భారత్ పెద్దఎత్తున సుంకాలు వసూలుచేస్తోందని ఆరోపించారు. అవి ప్రపంచంలోనే అత్యధికమన్నారు. తాము భారత్‌తో పెద్దగా వ్యాపారం చేయడం లేదు కానీ, వారు మాతో చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్‌పై విధించిన సుంకాలను ఆయన సమర్థించుకున్నారు.

ట్రంప్ అహంకారం వల్లే భారత్‌తో సంబంధాలు దెబ్బతింటున్నాయి

భారత్ వాణిజ్య విధానాల కారణంగా అమెరికా తయారీదారులకు భారీగా నష్టం జరుగుతుందని ట్రంప్ ఆరోపించారు. భారత్ ఉత్పత్తులు యూఎస్‌లో భారీగా దిగుమతి అవుతున్నాయన్నారు. కానీ, మన వస్తువులపై 100 శాతం సుంకాలు వసూలుచేస్తుండటంతో యూఎస్ ఉత్పత్తులు తక్కువగా ఎగుమతి చేస్తున్నామన్నారు. భారత్ సుంకాల విధానం కారణంగా అమెరికా కంపెనీలు బయటకు వెళ్లి నిర్మాణాలు చేపడుతున్నాయన్నారు. ఈసందర్భంగా హార్లే డేవిడ్‌సన్ మోటార్ సైకిళ్ల గురించి ప్రస్తావించారు. అధిక సుంకాల కారణంగా ఆ సంస్థ.. భారత్‌లో ప్లాంట్‌ను నిర్మించి విక్రయాలు జరపాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈక్రమంలోనే తన విధానాల వల్ల వేలాది కంపెనీలు యూఎస్‌లోకి తరలివస్తున్నాయన్నారు. చైనా, మెక్సికో, కెనడా దేశాలకు చెందిన పలు కార్ల కంపెనీలు తమ దేశంలోకి వస్తున్నాయన్నారు.

అనారోగ్యం వదంతులపై క్లారిటీ..

ఇటీవల ట్రంప్ బహిరంగ కార్యక్రమాల్లో హాజరుకాకపోవడంతో.. ఆయన చనిపోయారంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ.. అవన్నీ ఫేక్ న్యూస్‌లని కొట్టిపడేశారు. తన ఆరోగ్యంపై వచ్చిన వదంతుల గురించి విన్నానని, అయితే.. అవన్నీ ఫేక్ న్యూస్‌లని ట్రంప్ స్పష్టం చేశారు.

రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్: సీఎం చంద్రబాబు

అమరావతి: అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో ఎరువుల లభ్యతపై సీఎం మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశామని, రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ ఎరువులపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం. యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. త్వరలో 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. నాలుగేళ్లలో సగటున 36.71లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడాలనుకున్నాం. గత పదిరోజుల్లో 25వేల మె.ట యూరియా పంపిణీ చేశాం. మరో పది రోజుల్లో 44,580 మె.ట యూరియా వస్తోంది. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించాం. ఆధార్ ద్వారా ఎవరికెంత యూరియా కావాలో పంపిణీ చేస్తాం. ఎరువుల అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.రాష్ట్రంలో నేర్థులు ఎక్కువయ్యారు. కృష్ణా జిల్లాలో యూరియా లారీని వైకాపా నేత అడ్డుకొని వివాదం చేశాడు. రైతుల ముసుగులో వైకాపా కార్యకర్తలు రాజకీయాలు చేస్తే ఖబడ్దార్. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారని ఎవరు చెప్పారు?ప్లాంట్ సమర్థతను పెంచడానికి కొన్ని సర్వీసులను ఔట్‌సోర్సింగ్ చేస్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.12వేల కోట్లు నిధులు వచ్చాయి. ఔట్‌సోర్సింగ్ నెపంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఫేక్ రాజకీయాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. సామాజిక మాధ్యమాల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించం. ఎరువుల కొరత ఉందని చెబితే.. అక్కడికి నేనే వెళ్తా. నిజంగా యూరియా కొరత ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం. యూరియా కొరత లేకున్నా దుష్ప్రచారం చేస్తే జైలులో వేస్తాం. ప్రతిపక్ష హోదా అడగడానికి వైకాపాకు బుద్ధి ఉందా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేము కాదు.. ప్రజలు. వాళ్ల అరాచకాలు చూసి.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గులకరాయి, గుండెపోటు, కోడికత్తి డ్రామా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజా సమస్యలపై శ్రద్ధ ఉంటే.. అందుకు అనుగుణంగా పనిచేయాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

ఎస్సీఓ సదస్సులో భారత్ మమ్మల్ని ప్రతీకారం తీర్చుకుంది!

ఏడుస్తున్న అజర్‌బైజాన్.. ఏం జరిగింది? అసలు కథ!

ఆపరేషన్ సింధూర్' సందర్భంగా పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన దేశాలలో అజర్‌బైజాన్ ఒకటి. ఇప్పుడు ఉగ్రవాదాన్ని సమర్థించే పాకిస్తాన్‌కు అండగా నిలిచిన అజర్‌బైజాన్, భారతదేశంపై నిరాధారమైన ఆరోపణలు చేసింది. షాంఘై సహకార సంస్థలో పూర్తి స్థాయి సభ్యత్వం పొందాలనే తమ ప్రయత్నాన్ని భారతదేశం అడ్డుకుందని ఆ దేశం ఆరోపించింది. షాంఘై సహకార సంస్థ సదస్సులో పూర్తి స్థాయి సభ్య దేశంగా చేరకుండా భారతదేశం తమపై ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తోందని అజర్‌బైజాన్ ఆరోపించింది. పూర్తి స్థాయి సభ్య దేశంగా చేరడానికి అజర్‌బైజాన్ ప్రయత్నించిందని, కానీ భారతదేశం తన ప్రభావాన్ని ఉపయోగించి ఆ ప్రయత్నాన్ని అడ్డుకుందని అజర్‌బైజాన్ మీడియా ఆరోపించింది.

భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటోందని ఆరోపణ

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారతదేశం 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఈ ఆపరేషన్ సమయంలో, అజర్‌బైజాన్ పాకిస్తాన్‌కు మద్దతు పలికింది, అందుకే ఇప్పుడు భారతదేశం ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయేవ్ చైనాలోని టియాంజిన్‌లో పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌ను కలుసుకున్నారు. ఈ సమావేశంలో, భారతదేశానికి వ్యతిరేకంగా సైనిక చర్యలో విజయం సాధించారని చెబుతూ పాకిస్తాన్ ప్రధానమంత్రిని ప్రశంసించినట్లు సమాచారం.

పాకిస్తాన్‌తో సోదర సంబంధం

ఉగ్రవాదాన్ని సమర్థించే పాకిస్తాన్‌కు అండగా నిలిచిన అజర్‌బైజాన్, ఇప్పుడు భారతదేశం తమపై ప్రతీకారం తీర్చుకుందని నిరాధారమైన ఆరోపణలు చేసింది. అజర్‌బైజాన్ అధ్యక్షుడు అలీయేవ్ మాట్లాడుతూ, "పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న అజర్‌బైజాన్‌పై ప్రతీకారంగా అంతర్జాతీయ సంస్థలలో భారతదేశం అజర్‌బైజాన్‌ను ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ అజర్‌బైజాన్ వీటన్నింటిని పట్టించుకోదు. పాకిస్తాన్‌తో మాకున్న సోదర సంబంధం అన్నిటికంటే ముఖ్యమైనది" అని అన్నారు. షాంఘై సహకార సంస్థలో పూర్తి స్థాయి సభ్య దేశంగా చేరకుండా అడ్డుకోవడం ద్వారా భారతదేశం అంతర్జాతీయ దౌత్య నియమాలను ఉల్లంఘించిందని అజర్‌బైజాన్ మీడియా ఆరోపించింది.

ఆపరేషన్ సింధూర్

షాంఘై సహకార సంస్థలో ప్రస్తుతం భారత్, చైనా, రష్యా, పాకిస్తాన్, కజకిస్తాన్, కిర్గిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇరాన్.. ఇలా మొత్తం 9 దేశాలు పూర్తి స్థాయి సభ్య దేశాలుగా ఉన్నాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారతదేశం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు చేసింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారతదేశం చేసిన ఈ దాడులకు ప్రతీకారంగా పాకిస్తాన్ భారతదేశ సరిహద్దు గ్రామాలపై దాడి చేసింది.

పాకిస్తాన్ వైపు నిలిచిన అజర్‌బైజాన్

భారతదేశం వడ్డీతో సహా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు మూడు రోజుల పాటు జరిగిన ఈ పోరాటం ముగిసింది. ఈ పోరాటంలో టర్కీ పాకిస్తాన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఇచ్చి మద్దతు ఇచ్చింది. అదేవిధంగా అజర్‌బైజాన్ కూడా పాకిస్తాన్ వైపు నిలిచింది. దీనివల్ల అజర్‌బైజాన్, టర్కీలతో భారతదేశ వాణిజ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ రెండు దేశాలకు భారతీయులు పర్యటనలకు వెళ్ళకూడదని, ఆ దేశాల వస్తువులను కొనుగోలు చేయకూడదని భారతీయులు సోషల్ మీడియాలో విజ్ఞప్తి చేశారు.

జిల్లా సోషల్ మీడియా కార్యాల నిర్వహణ సభ్యుడుగా...

పొంగూరు సుధాకర్

మాజీ ఎమ్మెల్యే మేకపాటి కి ధన్యవాదాలు తెలిపిన సుధాకర్

అక్షరవిజేత,ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామానికి చెందిన పొంగూరు సుధాకర్ కి ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేగపాటి రాజమోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు జిల్లా సోషల్ మీడియా విభాగంలో కార్యాల నిర్వహణ సభ్యుడుగా నియమితులవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2029లో పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు తన శక్తివంచన కృషి చేస్తానని తెలిపారు. తన ఊపిరి ఉన్నంతవరకు వైసీపీ జండా భుజాల మీద మోసేందుకు సంసిద్ధంగా ఉన్నామని.. అభిమానం ఆయువు ఉండేంతవరకు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు పేర్కొన్నారు.

యువనేత యనమల రాజేష్ పుట్టినరోజు వేడుకలు....

అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తేటగుంట మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, తుని మండలం వాణిజ్య విభాగం అధ్యక్షులు పప్పు నవీన్, పప్పు అప్పారావు, మోటుకూరు శివశంకర్, కాసుపు తాతారావు వారి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నేత యనమల రాజేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల రాజేష్ మాట్లాడుతూ యువత రాజకీయంగా మరింత అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందటంతో పాటు మరి కొంతమంది యువతకు ఉపాధి కల్పించే విధంగా ఉండాలన్నారు. అలాగే నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు

విద్యార్థుల చేత క్లీనింగ్ పనులు చేయిస్తున్న హాస్టల్ వార్డెన్

అక్షరవిజేత ,రామకుప్పం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో హాస్టల్ గదులలో మరియు స్కూల్ గదులను మరియు హాస్టల్ పరిసరాలను చదువుకుంటున్న విద్యార్థుల చేత చెత్తను క్లీన్ చేపిస్తున్న అక్కడి హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ లోపం కనిపిస్తుంది... ఎందుకంటే అక్కడ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఇంతకు మునుపు రావాల్సిన వేతనం రాకపోవడంతో వారు రాలేదు రామకుప్పం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంత జరుగుతున్న ఇంతవరకు సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు విద్యార్థులకు 2:30 గంటలవుతున్న పిల్లలకు భోజనాలు పెట్టకుండా వారి చేత రిటైర్మెంట్ ఫంక్షన్కు వచ్చిన గెస్ట్ లకు మరియు ఉపాధ్యాయులకు భోజనాలు వడ్డించడం ప్లేట్లు క్లీన్ చేయడం వంటి పనులు చేయించారు .కానీ సామాజిక మాధ్యమాల్లో ద్వారా వచ్చిన సంబంధిత అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం. ఈ విషయం మీద చిత్తూరు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేశారు.

ఓర్నాయనో.. మూత్రం వాసన వస్తుందా..? ఈ తీవ్రమైన వ్యాధులకు సంకేతం కావొచ్చు..

చాలా మందికి మూత్రం నుండి దుర్వాసన లేదా అసాధారణమైన వాసన సమస్య ఉంటుంది. కొన్నిసార్లు దీనికి కారణం సాధారణం.. కానీ ఈ వాసన అలాగే కొనసాగుతుంటే.. అది తీవ్రమైన ఆరోగ్య సమస్యకు సంకేతం కూడా కావచ్చు.. మూత్రం దుర్వాసన.. వ్యాధుల గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..మూత్రం నుండి వచ్చే అసాధారణ వాసన (దుర్వాసన) చాలా మందికి ఆందోళన కలిగిస్తుంది.. సాధారణంగా మూత్రం తేలికపాటిది.. దాదాపు వాసన ఉండదు.. కానీ కొన్నిసార్లు అది బలమైన, దుర్వాసన లేదా అమ్మోనియా లాంటి వాసనను వెదజల్లడం ప్రారంభిస్తుంది. మూత్రం నుండి వచ్చే వాసనతో పాటు, తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జనలో మంట లేదా నొప్పి, మూత్రం రంగులో మార్పు, కడుపు లేదా నడుము నొప్పి, అలసట %-% జ్వరం వంటి ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఈ సంకేతాలు శరీరంలో ఏదో ఒక రకమైన సమస్య లేదా ఇన్ఫెక్షన్‌ను సూచిస్తాయి.మూత్రం అసాధారణ వాసన వెనుక అనేక కారణాలు ఉండవచ్చు.. అత్యంత సాధారణ కారణం డీహైడ్రేషన్.. అంటే శరీరంలో నీరు లేకపోవడం. శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, మూత్రం మందంగా మారుతుంది.. దాని వాసన బలంగా, అసాధారణంగా (తీవ్ర దుర్వాసన) మారుతుంది. దీనితో పాటు, మన ఆహారపు అలవాట్లు కూడా మూత్రం వాసనను ప్రభావితం చేస్తాయి. ఉన్ను, ఉల్లిపాయ లేదా వెల్లుల్లి వంటి కొన్ని ఆహార పదార్థాలు మూత్రం వాసనను మార్చగలవు. దీనితో పాటు, మందులు %-% విటమిన్ సప్లిమెంట్లు కూడా మూత్రం వాసనను మార్చగలవు. స్త్రీలలో ఋతుస్రావం సమయంలో హార్మోన్ల మార్పులు కూడా మూత్రం వాసనను అసాధారణంగా చేస్తాయి. అందువల్ల, వాసన కొనసాగితే లేదా బలంగా మారితే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..మూత్రంలో దుర్వాసన ఏ వ్యాధి లక్షణం?..సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగంలో హెచ్ఓడీ డాక్టర్ హిమాన్షు వర్మ వివరిస్తూ.. మూత్రం వాసన అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు. అత్యంత సాధారణ సమస్య యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ .. దీనిలో మూత్రంలో బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణంగా మూత్రం బలంగా %-% దుర్వాసన వస్తుంది. డయాబెటిస్‌లో, శరీరంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు, మూత్రం దుర్వాసన రావచ్చు. కొన్నిసార్లు, మూత్రపిండాల వ్యాధి లేదా రాళ్ల కారణంగా మూత్రం లోహంలాగా వాసన రావచ్చు. దీనితో పాటు, కాలేయ సమస్యలు కూడా మూత్రంలో దుర్వాసనకు కారణమవుతాయి. మూత్రంతో పాటు నొప్పి, మంట, మూత్రం రంగు మారడం, తరచుగా మూత్రవిసర్జన, జ్వరం లేదా బలహీనత వంటి

సమస్యలు కూడా కనిపిస్తే.. అది తీవ్రమైన పరిస్థితికి సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని పరీక్షించాలి.మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి తగినంత నీరు త్రాగాలి.. తద్వారా మూత్రం పలుచగా మారుతుంది. దీంతో దుర్వాసన తగ్గుతుంది. పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోండి. మీకు తరచుగా మూత్రవిసర్జన లేదా మంట వంటి సమస్యలు ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, ప్రాసెస్ చేసిన ఆహారాలను అధికంగా తినకుండా ఉండండి.మధుమేహం లేదా మరే ఇతర వ్యాధితో బాధపడుతున్న రోగులు.. ఎప్పటికప్పుడు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేయించుకోవడంతోపాటు.. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.ఏదైనా ఔషధం లేదా సప్లిమెంట్ తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి.. ఎలా పడితే అలా మందులు తీసుకోవద్దు..మీకు ఏమైనా సమస్యలుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించండి..

లివర్ సమస్యలున్న వారు పసుపు తినొచ్చా..? ఒకవేళ తింటే ఏం జరుగుతుంది..

మన శరీరానికి కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం.. ఇది శరీరంలోని అనేక ముఖ్యమైన విధులకు సహాయపడుతుంది. కాలేయ వ్యాధులు ఉన్న రోగులు తమ ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అటువంటి పరిస్థితిలో వారు పసుపు తినాలా..? వద్దా..? అనే సందేహం వ్యక్తమవుతుంది. ఈ విషయంలో నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి. లివర్ సమస్యలున్న వారు పసుపు తినొచ్చా..? ఒకవేళ తింటే ఏం జరుగుతుంది..కాలేయం మన శరీరంలోని అతిపెద్ద అంతర్గత అవయవం.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది శరీరం నుండి విష పదార్థాలను తొలగిస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది.. శక్తిని ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. ఇది రక్త పరిమాణం, ప్రోటీన్ స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. కాలేయం దెబ్బతినడం అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. అధికంగా మద్యం సేవించడం, జంక్ ఫుడ్, నూనె %-% కారంగా ఉండే ఆహారం, ఊబకాయం, హెపటైటిస్ వైరస్, దీర్ఘకాలిక మందుల వాడకం, హార్మోన్ల అసమతుల్యత అన్నీ కూడా కాలేయ సమస్యలను పెంచుతాయి. దీనితో పాటు, తగినంత నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి తప్పుడు జీవనశైలి అలవాట్లు కూడా కాలేయాన్ని బలహీనపరుస్తాయి. కాలేయం సరైన జాగ్రత్త తీసుకోకపోతే, ఈ అవయవం క్రమంగా ప్రభావితమవుతుంది.. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక్కోసారి అత్యవసర పరిస్థితికి కూడా దారితీయొచ్చు..కాలేయం దెబ్బతినడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయి. అత్యంత సాధారణ సమస్యలు ఫ్యాటీ లివర్, కామెర్లు, హెపటైటిస్, సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్.. ఫ్యాటీ లివర్‌లో, లివర్ కణాలలో కొవ్వు పేరుకుపోతుంది.. ఇది దాని పనితీరును ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. కాలేయానికి వాపు, నష్టం కలిగిస్తుంది. లివర్ సిర్రోసిస్‌లో, ఆరోగ్యకరమైన కణాలు ప్రభావితమవుతాయి. ఈ వ్యాధులు అలసట, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, చర్మం %-% కళ్ళు పసుపు రంగులోకి మారడం, వాపు, జీర్ణ సమస్యలు వంటి సమస్యలను కలిగిస్తాయి. తీవ్రమైన లివర్ దెబ్బతిన్న సందర్భంలో, శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోతాయి. ఇది మెదడు %-% ఇతర అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో లివర్ రోగులు పసుపు తినొచ్చా..? లేదా..? నిపుణులు ఏం చెబుతున్నారు.. లాంటి విషయాలను ఈ కథనంలో తెలుసుకోండి..కాలేయ వ్యాధులలో పసుపు తినొచ్చా..?ఢిల్లీలోని %=మీ% హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో %నూణ% ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తూ, పసుపులో కర్కుమిన్ అనే మూలకం ఉంటుందని, ఇది వాపును తగ్గిస్తుందని %-% యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని వివరించారు. పసుపు వినియోగం కొంతవరకు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అయితే, సిర్రోసిస్, హెపటైటిస్ లేదా కాలేయ వైఫల్యం వంటి తీవ్రమైన కాలేయ వ్యాధులలో పసుపును అధికంగా తీసుకోవడం హానికరం.. అందువల్ల, పసుపును తక్కువ పరిమాణంలో ఆహారంలో చేర్చడం

సురక్షితమని భావిస్తారు.. ఇంకా పాలలో చిటికెడు పసుపు లేదా కూరగాయలలో పసుపు జోడించడం వంటివి చేస్తారు.. అయితే.. దీనిని పెద్ద పరిమాణంలో తీసుకోవడం లేదా సప్లిమెంట్ల రూపంలో తీసుకోకుండా ఉండడం మంచిది.. దీనిని ఎల్లప్పుడూ పరిమిత పరిమాణంలోనే తీసుకోండి..కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని డాక్టర్ సుభాష్ అంటున్నారు. ఆకుకూరలు, ఓట్ మీల్, బార్లీ, బ్రౌన్ రైస్, పండ్లు వంటి సహజ ఫైబర్స్ అధికంగా ఉండే ఆహారాలు కాలేయాన్ని శుభ్రపరచడానికి.. మంచిగా పనిచేయడానికి సహాయపడతాయి. గుడ్లు, చేపలు, వేరుశెనగలు, పప్పుధాన్యాలు ప్రోటీన్ కు మంచి మూలం.. ఇది కాలేయాన్ని బలపరుస్తుంది. దీనితో పాటు, ఆల్కహాల్ %-% నూనె పదార్థాలను నివారించండి.. పుష్కలంగా తగినంత నీరు త్రాగండి.ఈ విషయాలను గుర్తుంచుకోండి..పసుపును పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి.పసుపు సప్లిమెంట్లు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. ఆల్కహాల్ %-% నూనె పదార్థాలకు దూరంగా ఉండండి.ఆరోగ్యకరమైన %-% పోషకమైన ఆహారం తీసుకోండి. తగినంత నీరు త్రాగండి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉండండి..మీ దినచర్యలో వ్యాయామం %-% యోగాను చేర్చుకోండి. వీలైనప్పుడల్లా నడవండి.. నడక ఆరోగ్యానికి చాలా మంచిది.

రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఈ రూట్‌లలో ప్రత్యేక రైళ్లు పొడగింపు!

దసరా, దీపావళి పండగలు సమీపిస్తున్న వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పండగల సమయాల్లో ప్రయాణికులకు సౌకర్య వంతమైన ప్రయాణాన్ని అందాలనే ఉద్దేశంతో.. పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల సేవలను మరో నెలపాటు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. దసరా, దీపావళి పండగలు సమీపిస్తున్న వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల గడువును మరోసారి పొడిగించింది. ఈ మేరకు ఆగస్టుతో ముగియనున్న గడువును నవంబర్ 24 వరకు పొడగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే శాఖ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ రైల్వేశాఖ నిర్ణయంతో పండగలకు సొంత ఊళ్లకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రయాణికులకు ప్రయాణం సులభతరం కానుంది.ప్రత్యేక రైళ్ల వివరాలు..తిరుపతి- సాయినగర్ షిర్డీ మధ్య రాకపోకలు సాగించే (07637/07638) నెంబర్ గల ప్రత్యేక రైళ్ల సేవలను నవంబరు 24 వరకు పొడగిస్తున్నట్టు రైల్వేశాఖ పేర్కొంది. అదేవిధంగా, నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య నడిచే (07219/07220) నెంబర్ గల ప్రత్యేక రైళ్లు కూడా నవంబరు 24 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.వీటితో పాటు హైదరాబాదు-కన్యాకుమారి మధ్య నడిచే (07230/07229) నెంబర్ గల ప్రత్యేక రైలు, కాచిగూడ-మధురై మధ్య నడిచే (07191/07192) నెంబర్లు గల ప్రత్యేక రైళ్లను సేవలను కూడా పొడగిస్తున్నట్టు రైల్వేశాఖ పేర్కొంది. అలాగే హైదరాబాదు-కొల్లాం మధ్య నడిచే (07193/07194) నెంబర్ గల ప్రత్యేక రైళ్లు తిరుపతి, రేణిగుంట మీదుగా నవంబరు చివరి

వరకు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు.

కోట్ల మంది కస్టమర్లు..ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అరుదైన ఘనత..!

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తన 8 సంవత్సరాల సేవలలో 12 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుందని, బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా ప్రాసెస్ చేసి, దేశవ్యాప్తంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించిందని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రారంభమైనప్పటి నుండి, %స్రాదీ% ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా అవతరించిందని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (%స్రాదీ%) తన 8 సంవత్సరాల సేవలలో 12 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుందని, బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా ప్రాసెస్ చేసి, దేశవ్యాప్తంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించిందని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రారంభమైనప్పటి నుండి, %స్రాదీ% ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా అవతరించిందని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు మరియు 1.90 లక్షలకు పైగా పోస్ట్‌మెన్ మరియు గ్రామీణ డాక్ సేవక్‌ల (%+ణూ%) పరిధిని పెంచుకోవడం ద్వారా భారతదేశంలోని సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన మరియు విశ్వసనీయ బ్యాంకుగా అవతరించడంలో బ్యాంక్ కీలక పాత్ర పోషించింది. భారతదేశంలో సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన, విశ్వసనీయ బ్యాంకును నిర్మించాలనే దార్శనికతతో 2018లో ప్రారంభించింది మోదీ సర్కార్. భాగస్వామి సంస్థల సహకారంతో బ్యాంక్ ఎండ్-టు-ఎండ్ చెల్లింపులు, పెన్షన్ చెల్లింపులు, రిఫెరల్ టై-అప్‌ల ద్వారా క్రెడిట్ ఫెసిలిటేషన్, బీమా, పెట్టుబడి ఉత్పత్తులకు విస్తరించిందని మంత్రిత్వ శాఖ

తెలిపింది. డిజిస్మార్ట్, ప్రీమియం ఆరోగ్య సేవింగ్స్ ఖాతా, ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ వంటి కొత్త ఆఫర్‌లు కస్టమర్ సౌలభ్యం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ఆన్-డిమాండ్ లభ్యతకు కొత్త కోణాలను జోడించాయి. రుపే వర్చువల్ డెబిట్ కార్డ్, (ఆధార్-ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్), క్రాస్-బోర్డర్ రెమిటెన్స్‌లు, భారత్ బిల్‌పే ఇంటిగ్రేషన్ అట్టడుగు స్థాయిలో నిజంగా సమగ్రమైన ఆర్థిక సేవల ప్రదాతగా మార్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. విజయాలు భారతదేశంలో డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక చేరికను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని లక్షలాది మంది ప్రజలు అందుబాటులో నమ్మదగిన బ్యాంకింగ్ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

ఇక హెల్మెట్ లేకుంటే నో పెట్రోల్.. ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం

దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి బైక్‌ను నడపాలని ప్రభుత్వాలు, పోలీసులు పదేపదే చెబుతున్నా చాలా మంది హెల్మెట్ ధరించడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పంపుల్లో ఇంధనం పోయవద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది..చీశీ నవశ్రీఎవ్ చీశీ వ్రావ్‌తీశీశ్రీ%: భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు ఈ మరణాలను నివారించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ విషయంలో దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఒక పెద్ద చొరవ తీసుకుంది. 'నో హెల్మెట్, నో ఫ్యూయల్' ప్రచారం సెప్టెంబర్ 1, 2025 నుండి ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమైంది. దీని కింద హెల్మెట్ ధరించకుండా బైక్ లేదా స్కూటర్ నడిపే వారికి పెట్రోల్ బంకుల్లో ఇంధనం లభించదు. రానున్న రోజుల్లో కూడా అన్ని రాష్ట్రాల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని కొందరు సూచిస్తున్నారు. ఇది కూడా చదవండి: %దీవీఐ వ్రాఽశీశీవతీ%: బీఎండబ్ల్యూ నుంచి ఎలక్ట్రిక్ స్కూటర్.. హెల్మెట్ లేకుండా నడపవచ్చు! ఈ ప్రచారాన్ని ద్విచక్ర వాహన హెల్మెట్ తయారీదారుల సంఘం ప్రశంసించింది. అయితే వీటన్నింటిలోనూ పెద్ద సమస్య మార్కెట్లో నకిలీ హెల్మెట్లు వెల్లువెత్తడం, దీని గురించి అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. టూ-వీలర్ హెల్మెట్ తయారీదారుల సంఘం అధ్యక్షుడు రాజీవ్ కపూర్ మాట్లాడుతూ.. తక్కువ ధరల్లో లభించే హెల్మెట్లలో 95 శాతం నకిలీవని, ప్రజల ప్రాణాలను కాపాడటానికి బదులుగా, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ద్విచక్ర వాహనం అమ్మకంతో పాటు రెండు ఒరిజినల్ ఐఎస్ఐ సర్టిఫికేట్ పొందిన హెల్మెట్లను తప్పనిసరి చేయాలని కూడా ఆయన సూచించారు. అవగాహన ప్రచారాలతో పాటు ఈ నకిలీ హెల్మెట్ల సరఫరాపై కూడా కఠిన చర్యలు అవసరమని ఆయన అన్నారు. రెస్టారెంట్‌కు వచ్చిన వీధి కుక్క.. చివరకు ఏం జరిగిందో చూడండి..ఇది కూడా చదవండి: %గశీఖ్‌శీ%: పండగలకు ముందు కస్టమర్లకు షాకిచ్చిన జోమాటో.. భారీగా పెంచిన ఫీజు!ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని చాలా కంపెనీలు నాణ్యత లేని హెల్మెట్లు తయారు:వ్యవస్థీకృత మార్కెట్లో హెల్మెట్లకు డిమాండ్ స్థిరంగా ఉందని, కానీ అసంఘటిత రంగం దీనిని సద్వినియోగం చేసుకుంటోందని రాజీవ్ కపూర్ అన్నారు. నకిలీ హెల్మెట్ తయారీదారులు నిరంతరం పనిచేస్తున్నారు. ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్‌లోని , ఢిల్లీలోని కరారి వంటి ప్రాంతాల్లో రూ. 110 ధరకే నాణ్యత లేని హెల్మెట్‌లు పెద్ద మొత్తంలో అమ్ముడవుతున్నాయని ఆయన అన్నారు. ఈ నకిలీ హెల్మెట్‌లు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి.ఇది కూడా చదవండి: సామాన్యులకు అదిరిపోయే శుభవార్త.. తులం బంగారం ధర రూ.36 వేలు!ఢిల్లీలో అమ్ముడైన హెల్మెట్లలో దాదాపు 70 శాతం నకిలీవని నవభారత్ టైమ్స్ నివేదించింది. అవి ఒరిజినల్ ఇంపాక్ట్ టెస్ట్‌లో కూడా విఫలమయ్యాయి. ప్రతి ద్విచక్ర వాహన అమ్మకంలో రెండు ఒరిజిన సల్టి ఫైడ్ హెల్మెట్‌లు తప్పనిసరి చేయాలని, వాటి ధరను మోటార్‌సైకిల్ లేదా స్కూటర్ ధరకు జోడించాలని రాజీవ్ కపూర్ సూచించారు. దీనివల్ల ఒరిజినల్ హెల్మెట్‌లు ముందుగా వినియోగదారులకు చేరుతాయని, నో హెల్మెట్, నో ఫ్యూయల్ నియమాన్ని విజయవంతంగా అమలు చేయవచ్చని ఆయన అన్నారు. మార్కెట్లో మరిన్ని ఒరిజినల్ హెల్మెట్‌లు ఉన్నప్పుడు మాత్రమే ఈ చట్టం ప్రజలను రక్షించడంలో విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

పండగలకు ముందు కస్టమర్లకు షాకిచ్చిన జోమాటో.. భారీగా పెంచిన ఫీజు!

పండగ సీజన్ ప్రారంభం కాకముందే ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ కంపెనీ జొమాటో తన కస్టమర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. ప్లాట్ ఫామ్ ఫీజును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు జొమాటో ప్లాట్‌ఫామ్ రుసుమును కూడా పెంచింది..ఈ రోజులలో ఏదైనా ఫుడ్ కావాలంటే నిమిషాల్లోనే డెలివరీ అవుతుంటుంది. అయితే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీల సంఖ్య కూడా రోజురోజుకు పెరిగిపోతోంది. ఇక పండగ సీజన్ ప్రారంభం కాకముందే ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ కంపెనీ జొమాటో తన కస్టమర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. జొమాటో మంగళవారం తన ప్లాట్‌ఫామ్ ఫీజును 20 శాతం పెంచింది. ఎటర్నల్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని కంపెనీ ప్లాట్‌ఫామ్ ఫీజును మునుపటి ఆర్డర్‌కు రూ.10 నుండి రూ.12కి పెంచింది.ఇది కూడా చదవండి: %+శీశ్రీఎ ఖ్‌వ%: సామాన్యులకు అదిరిపోయే శుభవార్త.. తులం బంగారం ధర రూ.36 వేలు!జొమాటో ఆహారాన్ని డెలివరీ చేసే అన్ని నగరాల్లో కస్టమర్లకు ఫీజుల పెంపు జరిగింది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ప్రత్యర్థి సంస్థ స్విగ్గీ గత నెలలో ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్లాట్‌ఫామ్ రుసుమును రూ.14కి పెంచిన తర్వాత జొమాటో ఈ పెంపు నిర్ణయం తీసుకుంది.వచ్చిన వీధి కుక్క.. చివరకు ఏం జరిగిందో చూడండి..ఇది కూడా చదవండి: %ఖాఖ్షితీజూష్ట్రశీఅవ%: ఈ ఆరు యాప్స్ మీ స్మార్ట్‌ఫోన్‌లో తప్పకుండా ఉండాల్సిందే.. ఉపయోగం ఏంటో తెలుసా?గత సంవత్సరం కూడా పండుగ సీజన్‌లో ఫీజులు పెంపు:గత సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు జొమాటో ప్లాట్‌ఫామ్ రుసుమును కూడా పెంచింది. గత సంవత్సరం కంపెనీ ఆర్డర్ కు రూ.6 నుండి రూ.10 కి రుసుమును పెంచింది. గురుగ్రామ్‌కు చెందిన కంపెనీ తన ప్లాట్‌ఫామ్ రుసుమును ఆర్డర్ కు రూ.5 నుండి రూ.6 కి పెంచిన 3 నెలల తర్వాత ఈ పెరుగుదల జరిగింది.జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ లిమిటెడ్ నికర లాభంలో 36% వరుస క్షీణతను నివేదించింది. అంతకుముందు కంపెనీ నికర లాభం మార్చి త్రైమాసికంలో రూ.39 కోట్లుగా ఉండగా, ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో రూ.25 కోట్లుగా నమోదైంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖ్‌శ్రీ ఎఱఎవశీ%: రెస్టారెంట్‌కు వచ్చిన వీధి కుక్క.. చివరకు ఏం జరిగిందో చూడండి.. వీడియో వైరల్!జొమాటో కంటే ముందు మరో ఫుడ్ డెలివరీ దిగ్గజం స్విగ్గీ గత నెలలో ఫుడ్ డెలివరీ ఆర్డర్‌ల కోసం తన ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.2 పెంచింది. పండుగ సీజన్‌లో కస్టమర్ల నుండి ఆర్డర్‌లు పెరిగినందుకు కంపెనీ ఈ విషయాన్ని ప్రస్తావించింది. పండుగ డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవడానికి కంపెనీ తన ఫీజును రూ.12 నుండి రూ.14కి పెంచింది. ఫుడ్ డెలివరీ కంపెనీలు నిరంతరం తమ ఫీజులను పెంచుతూనే ఉన్నాయి. స్విగ్గీ గురించి చెప్పాలంటే దాని ఫీజు ఏప్రిల్ 2023లో రూ. 2, జూలై 2024లో రూ.6కి పెంచారు. ఆ తర్వాత అక్టోబర్ 2024లో రూ. 10గా మారింది. ఇప్పుడు దాని ఫీజు రూ. 14గా మారింది. ఈ విధంగా గత 2 సంవత్సరాలలో స్విగ్గీ తన ఫీజులను ఆశ్చర్యకరంగా భారీగా పెంచింది. స్విగ్గీ రోజుకు 20 లక్షలకు పైగా ఆర్డర్‌లను ప్రాసెస్ చేస్తుందని, ప్రస్తుత ప్లాట్‌ఫామ్ ఫీజు స్థాయిలో ఇది రోజుకు కోట్ల రూపాయల అదనపు ఆదాయాన్ని సృష్టిస్తుంది.

స్పోర్ట్స్

బిగ్?బాష్ లీగ్?లోకి అశ్విన్ ఎంట్రీ-

తొలి ఇండియన్ గా రికార్డ్ కొడతాడా?

అశ్విన్ కొత్త ప్రయాణం- తర్వాత విదేశీ లీగ్?లో స్పిన్ మాంత్రికుడు?

భారత క్రికెట్?లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలం తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది.

అశ్విన్ క్రికెట్?లో ప్రస్థానం

అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం.

క్రికెట్ ఆస్ట్రేలియా ప్రయత్నాలు

క్రికెట్ వరల్డ్?లో తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్?బాష్ లీగ్' . క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్?కు దూరం కావ్సల్సిందే. కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్?కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్?తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్? స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్?ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది.

అశ్విన్ కొత్త ఆలోచనలు

ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్?గా, క్రికెట్ అనాలిస్ట్?గా కూడా అశ్విన్ తన భవిష్యత్?ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్?ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్?లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్?లో ఏ జట్టు తరఫున ఆడతాడు? మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్?కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

వరల్డ్? బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కు భారత్ ఆతిథ్యం- 17ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి!

ప్రపంచ ఛాంపియన్‌షిప్ 2026- రెండోసారి టోర్నీకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్!

2025 : 2026 ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్?కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మంగళవారం ప్రకటించింది. ఈ టోర్నీ భారత్ న్యూ దిల్లీ నగరం వేదికగా జరగనుంది. పారిస్‌లో జరిగిన 2025 ప్రపంచ ఛాంపియన్‌షిప్ ముగింపు తర్వాత భారత్ ఆతిథ్యాన్ని ఖరారు చేసింది. దీంతో దాదాపు 17ఏళ్ల తర్వాత ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నమెంట్?కు భారత్ వేదిక కానుంది. చివరిసారిగా 2009లో భారత్ ఈ అతి పెద్ద టోర్నమెంట్?కు హోస్టింగ్ హక్కులు పొందింది. ఆ తర్వాత ఇదే తొలిసారి. అప్పుడు ఈ టోర్నమెంట్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగింది. అంతేకాకుండా ఈ టోర్నమెంట్ ఎనిమిది సంవత్సరాల తర్వాత ఆసియా ఖండానికి తిరిగి వస్తుంది. ఆసియాలో చివరిసారిగా ఈ ఛాంపియన్‌షిప్ 2018లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలో జరిగింది. ఈ టోర్నమెంట్‌కు నాన్జింగ్ నగరం ఆతిథ్యం ఇచ్చింది.

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు ఏమిటి?

ఒలింపిక్ పోటీలు జరిగే సంవత్సరం మినహా, ఏటా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తుంది. ప్రపంచ ఛాంపియన్‌లను సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో పోటీలు నిర్వహిస్తారు. ఇందులో విజేత అత్యధిక ర్యాంకింగ్ పాయింట్లను పొందుతాడు. ఈ టోర్నమెంట్ 1977లో ప్రారంభమై 1983 వరకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగింది. ఆ తర్వాత ఇది 2005 నాటికి రెండేళ్లకు ఒకసారి, ఆ తర్వాత ఈ టోర్నమెంట్ ఏటా నిర్వహింస్తున్నారు.

భారత్ ప్రదర్శన

భారత్ ఈ టోర్నీలో అనేక ఏళ్ల నుంచి? స్థిరంగా మంచి ప్రదర్శననే ఇస్తోంది. 2011 నుంచి భారత్ ప్రతి ఎడిషన్‌లో కనీసం ఒక పతకాన్ని గెలుచుకుంటోంది. భారత షట్లర్లు ఇప్పటివరకు మొత్తం 15 పతకాలను గెలుచుకున్నారు. ఇందులో ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి.

సింధు టాప్?లో

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు భారత్? నుంచి ఈ టోర్నీలో అత్యధిక పతకాలను గెలుచుకున్న అథ్లెట్?గా ఉంది. 2019 ఎడిషన్‌లో ఓ స్వర్ణం సహా ఐదు పతకాలను గెలుచుకుంది. ఇందులో రెండు రజతాలు (2017, 2018), రెండు కాంస్యాలు (2013, 2014) ఉన్నాయి. దీని తర్వాత సైనా నెహ్వాల్ 2015లో రజతం, 2017లో కాంస్యం గెలుచుకుంది. 2011 ఎడిషన్‌లో మహిళల డబుల్స్‌లో జ్వాలా గుత్తా- అశ్విని పొన్నప్ప కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఇక 2021లో కిదాంబి శ్రీకాంత్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి- చిరాగ్ శెట్టి జంట ఈ టోర్నమెంట్‌లో టోక్యో 2022, పారిస్ 2025లో రెండు కాంస్య పతకాలను గెలుచుకున్నారు.

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025 విజేతలు

ఫైనల్లో థాయిలాండ్‌కు చెందిన కున్లావుట్ విదిత్‌సర్న్‌ను ఓడించి చైనాకు చెందిన షి యు క్వి పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. జపాన్‌కు చెందిన అకానే యమగుచి మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చైనాకు చెందిన చెన్ యు ఫీని ఓడించారు. పురుషుల డబుల్స్‌లో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ వాన్ హో - సియో సంగ్ జే గెలుపొందగా, చైనాకు చెందిన లియు షెంగ్ షు మరియు టాన్ నింగ్ మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు.

సినిమా చిత్రం

శ్రీలీల బాలీవుడ్ గుట్టు విప్పిందిలా!

టాలీవుడ్ డాల్ శ్రీలీల తెలుగు సినిమాల్ని కాదని బాలీవుడ్ చిత్రాల్ని లాక్ చేయడంతో అమ్మడిపై వ్యతిరే కత వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. : టాలీవుడ్ డాల్ శ్రీలీల తెలుగు సినిమాల్ని కాదని బాలీవుడ్ చిత్రాల్ని లాక్ చేయడంతో అమ్మడిపై వ్యతిరే కత వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. అఖిల్ లెనిన్%-% చిత్రం నుంచి తప్పుకోవడం సహా మరో రెండు సినిమాల విషయంలో శ్రీలీల తీరుపై కాస్త అసంతృప్తి వ్యక్తమవుతోంది. తెలుగు అమ్మాయి తెలుగు కథల్నే రిజెక్ట్ చేయడం ఏంటనే ప్రశ్న ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా వీటిపై శ్రీలీల వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. పాత్రల ఎంపిక విషయంలో తనకు భాషతో సంబంధం లేదంది. - పోలీస్ బాసులంతా కండల హీరో చుట్టూనే! ఈ మధ్య కాలంలో విన్న బాలీవుడ్ కథలు తన వాస్తవ జీవితానికి దగ్గరగా ఉన్నాయని పేర్కొంది. అలాగే తన జీవితానికి ఆ పాత్రలు కనెక్టింగ్ గా అనిపించినట్లు అభిప్రాయపడింది. ఇప్పటి వరకూ పోషించిన పాత్రలు తన వ్యక్తి త్వానికి పూర్తి భిన్నంగానే ఉన్నాయంది. పాత్ర ఎలాంటిదైనా వ్యక్తిగత జీవితాన్ని ప్రతిబింబించే పాత్రల్లో నటిస్తే ఆ మజా వేరుగా ఉంటుందంది. ఏ పాత్రలోనైనా నటించడానికి బధులు జీవించినప్పుడే నిజాయితీగా పని చేసినట్లు అనిపిస్తుదని అభిప్రాయపడింది. ఆషీకీ 3%-% తో అమ్మడు బాలీవుడ్ లో లాంచ్ అవుతోంది. - కిష్కింధపురి బిజినెస్ సంగతేంటి? అందులో కార్తీక్ ఆర్యన్ కి జోడీగా నటిస్తోంది. ఆషీకీ ఓ రొమాంటిక్ మ్యూజికల్ లవ్ స్టోరీ. ఈ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అయిన రెండు చిత్రాలు భారీ విజయం సాధించాయి. హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ సినిమాకు హైలైట్ గా నిలుస్తుంది.ఆషీకీ 3%-% లోనూ లెక్కకు మించి రొమాంటిక్ సన్నివేశాలున్నాయనే ప్రచా రం ఇప్పటికే జోరుగా సాగుతోంది. ఇంత వరకూ శ్రీలీల రొమాంటిక్ చిత్రాలు చేసింది లేదు. తెలుగులో ఆ తరహా ఛాన్సులు తనకు రాలేదు. శ్రీలీల వ్యాఖ్యల్ని బట్టి ఈ జానర్ చిత్రాలంటే అమితాసక్తి చూపిస్తోందని తెలుస్తోంది. - ఆమె అలా అనడం వల్లే దెయ్యంగా నటించా! అలాగే పటౌడీ వారసుడు ఇబ్రహీం అలీఖాన్ కు జోడీగానూ దిలేరే%-% చిత్రంలో ఎంపికైనట్లు ప్రచారం జరు గుతోంది. కొంత మంది బాలీవుడ్ భామల్ని పరిశీలించిన అనంతరం డైరెక్టర్ కూనాల్ దేశ్ ముఖ్ వాళ్ల కంటే శ్రీలీల ఆ పాత్రకు పర్ఫెక్ట్ సెట్ అవుతుందని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. అయితే దీనికి సంబం ధించి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు. ఇక తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ లో నటిస్తోంది. దీంతో పాటు మాస్ జాతర%-%లో మరోసారి రవితేజతో ఆడిపాడుతోంది. కోలీవుడ్ లో పరాశక్తి%-% అనే చిత్రంలో నటిస్తోంది.

బాస్టియన్ కు బై బై.. ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న శిల్పా శెట్టి!

బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి దంపతులు ఈ మధ్యకాలంలో వరుసగా వార్తల్లో నిలుస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి దంపతులు ఈ మధ్యకాలంలో వరుసగా వార్తల్లో నిలుస్తున్నారు. ఎప్పుడు ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూ హాట్ టాపిక్ గా నిలుస్తున్న ఈ జంట తాజాగా మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా తమ ఫేమస్ రెస్టారెంట్ ని మూసివేస్తున్నట్టు ప్రకటించి హాట్ టాపిక్ గా మారారు. మరి ముంబైలో ఎంతో ఫేమస్ అయిన రెస్టారెంట్ ని శిల్పా శెట్టి దంపతులు ఎందుకు మూసివేస్తున్నారు.. ? అప్పుల కారణంగానే రెస్టారెంట్ ని మూసి వేస్తున్నారా.. ?లేక కొత్త బిజినెస్ లోకి అడుగు పెట్టబోతున్నారా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. పోలీస్ బాసులంతా కండల హీరో చుట్టూనే! బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి సినిమాల్లోనే కాదు వ్యాపార రంగంలో కూడా రాణిస్తోంది.అలా ఇప్పటికే పలు వ్యాపారాలను స్టార్ట్ చేసిన శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి బిజినెస్ లో సక్సెస్ అయింది. కానీ గత కొద్ది రోజుల నుండి ఈ జంట తరచూ చిక్కుల్లో పడుతోంది. ఈ మధ్యనే ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త శిల్పా శెట్టి దంపతులు తనను మోసం చేశారని, రూ.60 కోట్లు నష్టపోయానంటూ వాళ్ల మీద కేసు పెట్టిన సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ కేసు సంగతి మరువకముందే మరోసారి వార్తల్లో నిలిచారు ఈ జంట. కిష్కింధపురి బిజినెస్ సంగతేంటి? తాజాగా శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలకు సంబంధించిన 'బాస్టియన్' అనే రెస్టారెంట్ ని గురువారం రోజు మూసివేస్తున్నట్టు తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా ప్రకటించింది శిల్పా శెట్టి. తన బాస్టియన్ రెస్టారెంట్ గురించి చెబుతూ.. "బాస్టియన్ మాకు ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఈ రెస్టారెంట్లో మాకు మర్చిపోలేని అందమైన క్షణాలు ఎన్నో ఉన్నాయి. ఎన్నో సంతోషాలను అందించిన ఈ రెస్టారెంట్ వేదిక ఇకపై మూత పడనుంది. ఈ రెస్టారెంట్లో చివరిసారిగా అనగా గురువారం రోజు ఒక పెద్ద వేడుక నిర్వహిస్తున్నాం. ఈ వేడుకలో మా సన్నిహితులు, వ్యాపార భాగస్వాములు అందరూ పాల్గొంటారు. అంతేకాదు కొత్త అనుభవాలతో త్వరలోనే మీ ముందుకు వస్తాను" అంటూ ప్రకటించింది.అయితే శిల్పా శెట్టి ప్రకటన క్షణాల్లో వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు ఇదేంటి ఈ హీరోయిన్ తన రెస్టారెంట్ ని ఎందుకు మూసివేస్తోంది..దానికి కారణాలేంటి అని చర్చించుకుంటున్నారు.. - ఆమె అలా అనడం వల్లే దెయ్యంగా నటించా! ముంబైలో ఉండే ఫేమస్ రెస్టారెంట్లలో శిల్పా శెట్టికి సంబంధించిన బాస్టియన్ రెస్టారెంట్ కూడా ఒకటి.ఈ రెస్టారెంట్ కు ముంబైలో ఏకంగా ఆరు బ్రాంచ్ లు ఉన్నాయి. అలాంటి ఈ ఫేమస్ రెస్టారెంట్ ని శిల్పా శెట్టి దంపతులు మూసి వేయడానికి కారణం ఏంటో తెలియాల్సి ఉంది. అయితే తాజాగా బాస్టియన్ రెస్టారెంట్ ని మూసివేస్తున్నట్టు తెలిపిన ప్రకటనలో త్వరలోనే కొత్త అనుభవాలతో మీ ముందుకు వస్తానని తెలిపింది కాబట్టి శిల్పా శెట్టి దంపతులు మళ్లీ ఏదైనా కొత్త బిజినెస్ స్టార్ట్ చేయబోతున్నారా అనే అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రెస్టారెంట్ మూసి వేయడానికి అసలు కారణం ఏంటో తెలియాల్సి ఉంది.చాలా రోజుల నుండి సినిమాలకు దూరంగా ఉంటున్న శిల్పా శెట్టి వివాదాల ద్వారా మాత్రం సోషల్ మీడియాలో హాట్